వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow


పేజీలు 10

మంగళవారం, నవంబరు 4, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## జుబీన్ గర్గ్‌ది హత్యే..!

### డిసెంబర్ 8కల్లా చార్జిషీటు వేస్తాం.. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ



తేజ్‌పూర్: సింగపూర్‌లో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయిన గాయకుడు జుబీన్ గర్గ్‌ది హత్యేనని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఆయన హత్యకు గురయ్యారని, ఇందుకు సంబంధించిన చార్జిషీటును కోర్టులో డిసెంబర్ 8వ తేదీలోగా వేస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ 19వ తేదీన జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చురుగ్గా సాగుతోందని సీఎం చెప్పారు. డిసెంబర్ 17వ తేదీకల్లా చార్జిషీటు సమర్పించాల్సి ఉండగా అంతకన్నా ముందుగానే వేస్తామని చెప్పారు.

# నెత్తురోడిన రహదారి



తెల్లవారక ముందే తాండూరు నుంచి హైదరాబాద్ బయల్దేరిన ఆర్టీసీ బస్సు ప్రయాణం మధ్యలోనే విషాదకర మలుపు తీసుకుంది. చేవెళ్ల మండలంలోని మీర్జాగూడ గేట్ వద్ద కంకరతో నిండిన టిప్పర్ వేగంగా దూసుకొచ్చి బస్సును ఢీకొట్టడంతో ఇద్దరు డ్రైవర్లు సహా 19 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 25 మందికి గాయాలు కాగా, వారిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది

**ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్.. 19 ప్రాణాలు బలి**

- తెల్లవారక ముందే ఘోర ప్రమాదం - నిద్రలోనే మృతి చెందిన ప్రయాణికులు
- కంకర టిప్పర్ బస్సుపై ఒరిగిపడి 8 వరుసల సీట్లు నుజ్జునుజ్జు
- ఇద్దరు డ్రైవర్లు సహా 19 మంది మృతి, 25 మందికి గాయాలు
- గాయపడిన వారిలో నలుగురి పరిస్థితి విషమం
- కుటుంబ సభ్యుల ఆర్తనాదాలతో చేవెళ్ల దవాఖానలో కన్నీరుమున్నీరు
- మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షలు,
- ఆర్టీసీ రూ.2 లక్షలు, కేంద్రం రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా
- ప్రధానమంత్రి మోదీ, సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్ సంతాపం వ్యక్తం



రంగారెడ్డి జిల్లా, నవంబర్ 3 : తాండూరు డిపోకు చెందిన బస్సు (టీఎస్ 34టీఏ 6354) తెల్లవారుజామున 4.30 గంటలకు 30 మంది ప్రయాణికులతో హైదరాబాద్ బయలుదేరింది. మార్గమధ్యంలో మరికొందరు ఎక్కడంతో ప్రయాణికుల సంఖ్య 70 దాటింది. చేవెళ్ల-వికారాబాద్ హైవేపై ఎదురుగా వచ్చిన కంకర టిప్పర్ (టీజీ 06టీ 3879) బస్సును బలంగా ఢీకొట్టడంతో టిప్పర్ బస్సుపై ఒరిగిపోయింది. కంకర మొత్తం బస్సులోకి జారిపడడంతో కుడివైపు ఎనిమిది వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదం తెల్లవారుజామున జరగడంతో చాలామంది ప్రయాణికులు నిద్రలో ఉన్నారు. ఢీకొట్టిన వెంటనే బస్సులోకి కంకర జారిపడడంతో కొందరు ఊపిరాడక చనిపోయారు. కొందరికి తీవ్రగాయాలు కాగా, మరికొందరు బస్సు లోపల చిక్కుకుపోయారు. డ్రైవర్లు ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో తాండూరుకు చెందిన 12 మంది మహిళలు, ఆరుగురు పురుషులు, ఒక 10 నెలల చిన్నారి ఉన్నారు. తాండూరులోని ట్రావెల్స్ యజమాని ఎల్లయ్యగౌడ్ ముగ్గురు కూతుళ్లు ౧ నందిని, సాయిప్రియ, తనూష

(మిగతా 2వ పేజీలో)

## డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు: సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ నవంబర్ 3 : డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు విధించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. చాలా విస్తృత స్థాయిలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అత్యున్నత న్యాయస్థానం షాక్ వ్యక్తం చేసింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో బాధితులు సుమారు 3000 కోట్లు కోల్పోవడం పట్ల కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. సైబర్ నేరాలకు పాల్పడుతున్న మోసగాళ్లు తమకు తాము భద్రతా సిబ్బందిగా, కోర్టు అధికారులుగా, ప్రభుత్వాధికారులు పరిచయం చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఆడియో, వీడియో కాల్స్‌తో బాధితులను పీడిస్తున్నారు. బాధితులను కాల్స్‌తో బందీలుగా చేసి .. డబ్బులు చెల్లించేలా వత్తిడి తెస్తున్నారు. చీఫ్ జస్టిస్ సూర్య కాంత్, ఉజ్వల్ భుయాన్, జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం డిజిటల్ అరెస్టు కేసులపై విచారణ చేపట్టింది. ఈ విషయంలో కోర్టుకు సూచనలు చేసేందుకు అమికస్ క్యూరీని నియమించారు. కేంద్ర హెూంశాఖ, సీబీఐ సమర్పించిన

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను పొడిగింపు

### కాల్పుల విరమణపై మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం



వరంగల్, నవంబర్ 3 : కాల్పుల విరమణపై మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను పొడిగిస్తూ మావోయిస్టు పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో లేఖ విడుదలైంది. తెలంగాణలో శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని.. అందుకు తెలంగాణ సర్కార్ కూడా స్పందించిందని పేర్కొంది. ఈక్రమంలో గత మే నెలలో

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీని శాసించనున్న యువత





### కాంగ్రెస్ మోసపు పూరిత హామీలతో తెలంగాణలో అధికారంలో వచ్చింది

#### ఆ ఒక్కటి తప్ప ఏం చేయలేదు.. సిఎంపై కిషన్ రెడ్డి ఫైర్

హైదరాబాద్ నవంబర్ 3 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు పెరిగిపోయాయి. అయితే తాజాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సిఎం రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. రాజకీయ విమర్శలకు పరిమితులు ఉండలని.. జూబ్లీహిల్స్‌కు పాకిస్థాన్‌తో లింక్ పెట్టడం ఏంటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడతూ.. కాంగ్రెస్ మోసపు పూరిత హామీలతో తెలంగాణలో అధికారంలో వచ్చిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప చేసిందేమీ లేదని

(మిగతా 2వ పేజీలో)

## కమీషన్లు రావని ఎస్ఎల్ బిసి టన్నెల్ ప్రాజెక్టును పక్కకు పెట్టారు

### టిఆర్ఎస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 3 : ఎస్ఎల్ బిసి టన్నెల్ పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని



సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎస్ఎల్ బిసి టన్నెల్ పనుల పురోగతిని పరిశీలించామని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా మన్నేవారి పల్లిలో సిఎం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ. 1968 కోట్లు అని అన్నారు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 30 కిలో మీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయ్యిందని, మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10 కి.మి. టన్నెల్ పూర్తి చేయలేదని, ఎస్ఎల్ బిసి టన్నెల్ ప్రాజెక్టుల్లో పెద్దగా కమీషన్లు రావని ఈ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని విమర్శించారు. ఎపిలో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పోతిరెడ్డి పాడును విస్తరిస్తుంటే కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని రేవంత్

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
మంగళవారం, నవంబరు 4, 2025

# జూబ్లీని శాసించనున్న యువత

**హైద్రాబాద్, నవంబర్ 3, (వాయిస్ టుడే)**



జూబ్లీహిల్స్ బైపోల్ రాజకీయం హీటెక్కింది. రోజురోజుకు అధికార, ప్రతిపక్షాలు విమర్శలతో ప్రచారాన్ని మరింత రసవత్తరంగా మారుస్తున్నాయి. పోలింగ్ దగ్గర పడుతున్న కొద్ది మూడు ప్రధాన పార్టీలు మరింత జోరుగా రంగంలోకి దిగాయి. ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక అంశం యువతే కావచ్చని నిపుణులు అంటున్నారు. ఎన్నికల కమిషన్ ప్రకారం.. నియోజకవర్గంలోని 4,01,365 మంది ఓటర్లలో యువత కూడా భారీగానే ఉన్నారు.1,30,042 మంది 18 నుంచి 35 సంవత్సరాల వయసు గలవారు, ఇందులో దాదాపు 85 శాతం మంది విద్యావంతులు. మరో 46,716 మంది ఓటర్లు 36 నుంచి 40 సంవత్సరాల వయస్సు వారు ఉన్నారు.ఈ ఓటర్లను ఆకర్శించడానికి రాజకీయ పార్టీలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు ఐటీ నిపుణులతో సమావేశాలు నిర్వహిస్తున్నాయి. సోషల్ మీడియాపై పట్టు ఉన్న టీమ్స్‌ను నియమించుకున్నాయి. యువతను చేరుకునేందుకు ఉన్న మార్గాల కోసం భారీగా ఎత్తున్న ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తోంమది. యువత కోసం కార్యక్రమాలను కూడా ప్లాన్ చేస్తున్నాయి. యువత సోషల్ మీడియాలో చురుగ్గా ఉండటంతో, డిజిటల్ ప్రచారాలను వేదికగా చేసుకుంటున్నాయి పార్టీలు.మొత్తం ఓటర్లలో 1,53,848 మంది 40 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసుగల ఓటర్లు కూడా కీలక పాత్ర పోషిస్తారు. ఇందులో జీతాలు పొందే ఉద్యోగులు ఎక్కువగా ఉన్నారు. దాదాపు 62,499 మంది ఓటర్లు 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు.మధ్య వయస్కులైన ఓటర్లను ఆకర్శించేందుకు పార్టీలు సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్నాయి. పాలక పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గురించి చెబుతోంది. బీఆర్ఎస్ పార్టీ తమ హయాంలోని కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలను గుర్తు చేస్తోంది. ఇక బీజేపీ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై దృష్టి సారిస్తోంది.పోలింగ్‌కు కేవలం కొన్ని రోజులు మాత్రమే ఉండటంతో ప్రచారం ఊపందుకుంది. 30 నుంచి 39 వయసు గల వారిలో 96,185 మంది ఓటర్లు ఉన్నారు. 40 నుంచి 49 సంవత్సరాల వయస్సు గలవారు 87,492, 50 నుంచి 59 మధ్య 67703 మంది ఓటర్లు ఉన్నారు. 18 నుంచి 19 ఏళ్ల వయసు ఓటర్లు 12,380 మంది ఉన్నారు. 20 నుంచి 29 ఏళ్ల వయస్సు వారు 72540 మంది ఓటర్లు ఉన్నారు.ఈ మేరకు రాజకీయ పార్టీలు తమ వ్యూహాలను రచిస్తున్నాయి. విద్యార్థులు, మొదటిసారి ఓటర్లు నేరుగా చేసుకోవడానికి యూత్ టీమ్స్‌ను ఏర్పాటు చేశాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో యువత ఓట్లు చాలా కీలకం కానున్నాయి. దీంతో రాజకీయ పార్టీలు వారిని ప్రసన్నం చేసుకుంటున్నాయి.

# నెత్తురోడిన రహదారి

హైదరాబాదుకు బయల్దేరి ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం కుటుంబాన్ని ముంచెత్తింది.

**సహాయక చర్యలు, కన్నీరుమున్నీరైన దవాఖాన**

స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, రెస్క్యూ బృందాలు చేరుకొని టిప్పర్‌ను క్రేన్ సాయంతో తొలగించాయి. మృతదేహాలను చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఆవరణలో కుటుంబ సభ్యుల ఆర్తనాదాలు మిన్నంటాయి. కలెక్టర్ నారాయణరెడ్డి పర్యవేక్షణలో పోస్టుమార్టం పూర్తి చేసి మృతదేహాలను స్వగ్రామాలకు తరలించారు.

**ప్రభుత్వం, ఆర్టీసీ, కేంద్రం నుంచి పరిహారం**

ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్ రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఆర్టీసీ నుండి రూ.2 లక్షలు, ప్రధానమంత్రి మోదీ ప్రకటించిన పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మరణించిన వారికి రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం అందించనున్నారు.

**నేతల పరామర్శ**

మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితరులు చేవెళ్ల ఆసుపత్రిని సందర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చారు. తాండూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్‌రెడ్డి, పైలట్ రోహిత్‌రెడ్డి




తదితరులు కూడా సంతాపం తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కేసీఆర్ మాట్లాడుతూ, "ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి," అని విజ్ఞప్తి చేశారు.

# కమీషన్లు రావని ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రాజెక్టును పక్కకుపెట్టారు




మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదని, కృష్ణా నది పేరు మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కెసిఆర్ నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కెసిఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించిందని, రూ. 1.86 లక్షల కోట్లలో కాళేశ్వరం కాంట్రక్టర్లకే రూ. 1.06 లక్షల కోట్లు చెల్లించారని తెలియజేశారు. గత పదేళ్లలో ఎపి ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసిందని, తెలంగాణలో మాత్రం కెసిఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని అన్నారు. టన్నెల్ బోర్ మిషన్ తో మిగతా పనులు చేయటం కష్టంగా మారిందని, ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులపై బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం తగదు అని హెచ్చరించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని సవాల్ విసిరారు. ఈ ప్రాజెక్టు పూర్తి కాకపోతే.. మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం జరుగుతుందని, ఆర్మీలో నిపుణులైన అధికారులను డిప్యుటేషన్ పై తీసుకువచ్చామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

**హెలిబోర్న్ ఏరియల్ సర్వేను పరిశీలించిన సీఎం రేవంత్**

నాగర్ కర్నూలు : శ్రీశైలం ఎడమ గట్టు కాలువ ప్రాజెక్టు టన్నెల్ పనులు కొనసాగించడానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తల నేతృత్వంలో హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, , కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లికి చేరుకున్న ముఖ్యమంత్రి సమీపంలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ -1 (ఔట్ లెట్ సీ- పాయింట్) వద్ద హెలిబోర్న్ ఏరియల్ ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ సర్వే కోసం హెలికాప్టర్లో ఏర్పాటు చేసిన అత్యంత అధునాతన ట్రాన్స్మిటర్ సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా భుగర్భ స్థితిగతులను తెలుసుకునే అంశాలను ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వివరించారు. ఎస్ఎల్బీసీ పనులను కొనసాగించడానికి టన్నెల్ ప్రాంతంలో 800–1000 మీటర్ల లోతులో షియర్ జోన్ (రాతి) అలాగే నీటి ప్రవాహాలు, వాటి తీవ్రతను గుర్తించడానికి ఈ సర్వేను ఉపయోగపడుతుంది. సర్వే చేపట్టే విధానంపై శాస్త్రవేత్తలు వివరించిన అనంతరం ముఖ్యమంత్రి సర్వే నిర్వహణకు హెలికాప్టర్ టేకాఫ్ కోసం అనుమతించారు. ఆ హెలికాప్టర్ వెంట ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి మరో హెలికాప్టర్లో కొంత దూరం ప్రయాణించి లోలెవల్లో జరిగే ఎక్సర్సైజ్ను పరిశీలించారు. సర్వే చేసే ప్రాంతం, సర్వే కోసం ఉపయోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, ఇతర అంశాలపై ఎన్జీఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్ కుమార్, శాస్త్రవేత్త డాక్టర్ హెచ్వీఎస్ సత్యనారాయణ, నీటి పారుదల శాఖ సలహాదారు, భారత సైనిక అధికారి పరీక్షిత్ వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, , నేనావత్ బాలు నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# 'ఫ్యామిలీ బిజినెస్'గా భారత రాజకీయాలు ::: శశిథరూర్



న్యూఢిల్లీ: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు , తిరువనంతపురం ఎంపీ శశి థరూర్ భారత రాజకీయలపై కీలక వ వ్యాఖ్యలు చేశారు.'భారత రాజకీయాలు ఒక కుటుంబ వ్యాపారం' అనే వ్యాసంలో వంశపార్యంపర్యంగా వస్తున్న రాజకీయ అధికారం, నాయకత్వ సంస్కృతిపై కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. అంతేకాదు ఈ ధోరణి భారత ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పును కలిగిస్తుందన్నారు. కాంగ్రెస్ నేతగా కాంగ్రెస్ పై స్పష్టమైన విమర్శలు చేయడం చర్చకు దారి తీసింది. దశాబ్దాలుగా, ఒకే కుటుంబం భారత రాజకీయాలపై ఆధిపత్యం చెలాయించింది అంటూ కాంగ్రెస్ వారసత్వం రాజకీయాలపై విమర్శలనెక్కుపెట్టారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం చరిత్రలో గొప్ప ?ప్రభావం ఉన్నప్పటికీ స్వతంత్ర భారతదేశ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ప్రధాన మంత్రులు ఇందిరా గాంధీ .రాజీవ్ గాంధీ, ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ,ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాలతో సహా నెహ్రూ–గాంధీ వంశానికి జన్మతః హక్కుగా ఉండిపోయింది. క్రమంగా ఈ ఆలోచన ప్రతి పార్టీలోనూ, ప్రతి ప్రాంతంలోనూ, ప్రతి స్థాయిలోనూ భారత రాజకీయాల్లోకి చొచ్చుకుపోయిందంటూ వ్యాఖ్యానించారు. భారత రాజకీయాలు కుటుంబ వ్యాపారంగా మారాయి, ఇక్కడ నాయకత్వం జన్మతః హక్కుగా పరిగణించబడుతోంది' అని అభిప్రాయపడిన శశి థరూర్ వంశపారంపర్యంగా సంక్రమించే రాజకీయ అధికారం పాలన , జవాబుదారీతనాన్ని దెబ్బతీస్తుందని వాదించారు. ఎందుకంటే ఈ విధంగా ఎంపికైన నాయకులు తరచుగా ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సవాళ్ల నుండి డిస్‌కనెక్ట్ చేయబడతారని విమర్శించారు. మమతా బెనర్జీ ,,మాయావతి వంటి ప్రత్యక్ష వారసులు లేని మహిళా రాజకీయ నాయకులు కూడా మేనల్లుళ్లను తమ వారసులుగా ఎంచుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్ట్ సిండికేట్‌లో ప్రచురించిన ఈ వ్యాసంలో శశి థరూర్, భారతీయ రాజకీయ రంగంలో రాజకీయ నాయకత్వం జన్మతః హక్కు అనే ఆలోచన స్థిరపడిపోయిందని, ఇది గ్రామ సభల నుండి పార్లమెంటు అత్యున్నత స్థాయి వరకు భారత పాలనలో ఇదే ధోరణి లోతుగా అల్లుకుపోయిందన్నారు. కానీ రాజకీయ వారసులే పాలనకు సరిపోతారనే విశ్వాంస పాతుకుపోయిందనీ. దీని పాలన నాణ్యత తప్పనిసరిగా దెబ్బతింటుందని థరూర్ రాసుకొచ్చారు. భారతదేశం రాజవంశాన్ని మెరిటోక్రసీగా మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. దీనికి ప్రాథమిక సంస్కరణలు అవసరం, చట్టబద్ధంగా తప్పనిసరి చేసిన పదవీకాల పరిమితులను విధించడం మొదలు, అర్థవంతమైన అంతర్గత పార్టీ ఎన్నికలు దాకా మెరిట్ ఆధారంగా నాయకులను ఎన్నుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించడానికి, అధికారం ఇవ్వడానికి సమిష్టి కృషి కావాలన్నారు. భారత రాజకీయాలు కుటుంబ సంస్థగా ఉన్నంత కాలం, 'ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే ఎన్నుకొనే' అనే నిజమైన ప్రజాస్వామ్య కల పూర్తిగా సాకారం కాబోదని ఆయన చెప్పారు. కాగా సీనియర్ కాంగ్రెస్ నేతగా ఆయన ప్రత్యక్షంగా కాంగ్రెస్ పార్టీపైనే తన విమర్శలను ఎక్కుపెట్టడం చర్చకు దారి తీసింది.

# డిజిటల్ అరెస్టు కేసుల్లో కఠిన శిక్షలు: సుప్రీంకోర్టు

రెండు నివేదికలను కోర్టు పరిశీలించింది.డిజిటల్ అరెస్టుతో బాధితుల నుంచి సైబర్ నేరగాళ్లు సుమారు మూడు వేల కోట్లు వసూల్ చేయడం షాకింగ్‌గా ఉందని, బాధితుల్లో సీనియర్ సిటిజన్లు ఉన్నారని, ఒకవేళ ఇలాంటి కేసుల్లో కఠినమైన ఆదేశాలు ఇవ్వకుంటే, ఈ సమస్య మరింత జఠిలంగా తయారు అవుతుందని ధర్మాసనం పేర్కొన్నది. జుడిషియల్ ఆదేశాలతో భద్రతా ఏజెన్సీలను బలోపేతం చేయాలని, ఇలాంటి కేసులపై ఉక్కుపాదం మోపాలని కోర్టు పేర్కొన్నది. డిజిటల్ అరెస్టుల కేసులపై నవంబర్ 10వ తేదీ మళ్లీ విచారణ చేపట్టనున్నారు. అమికస్ క్యూరీ ఇచ్చే సూచనల ఆధారంగా కొన్ని ఆదేశాలు ఇవ్వనున్నట్లు కోరింది.సిండికేట్ నేరగాళ్లు ఆఫ్‌షోర్ లొకేషన్ల నుంచి ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారని సీబీఐ తన రిపోర్టులో చెప్పినట్లు జస్టిస్ కాంత్ పేర్కొన్నారు. కేంద్రం, సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. కేంద్ర హోంశాఖకు చెందిన సైబర్ డివిజన్ ఇలాంటి కేసుల్ని డీల్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హర్యానాకు చెందిన ఓ మహిళ సీజేఐ బీఆర్ గవాయ్‌కి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసును వాదిస్తున్నారు. తప్పుడు కోర్టు ఆదేశాలను చూపిస్తూ నేరగాళ్లు ఫ్రాడ్‌కు పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. ఆ వృద్ధ మహిళ నుంచి నేరగాళ్లు కోటికిపైగా లూటీ చేశారు. సీబీఐ, ఈడీ, జుడిషియల్ అధికారులమని చెప్పి ఆడియో, వీడియో కాల్స్‌తో బెదిరించారని ఆమె పేర్కొన్నది. అంబాలాలో ఈ ఘటనపై రెండు కేసులు నమోదు అయ్యాయి.

# తెలంగాణ రాష్ట్రంలో మరో ఆరు నెలల పాటు కాల్పుల విరమణను పొడిగింపు

ఆరు నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించామని తెలిపింది. ఇదే విధంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నట్లు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది.

**లేఖలో ముఖ్యాంశాలు:**

కాల్పుల విరమణను మరో 6 నెలల పాటు కొనసాగిస్తున్నామని.. గత ఏప్రిల్, మే, జూన్ నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్టీలు, ప్రజాసంఘాలు, సామాజిక వర్గాలు శాంతియుత వాతావరణం కొనసాగాలని పెద్దఎత్తున ఉద్యమాలు చేశారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించింది.ఈ క్రమంలో గత మే నెలలో తాము 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటించాం.ఈ 6 నెలల కాలంలో అనుకున్న పద్ధతులను మా వైపు నుంచి అమలు జరిపి శాంతియుత వాతావరణం కొనసాగేలాగా వ్యవహరించాం.ఇదే శాంతియుత వాతావరణం కొనసాగాలని తెలంగాణ సమాజం కోరుకుంటోంది.కావున ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరో 6 నెలల పాటు కాల్పుల విరమణను ప్రకటిస్తున్నాం.గతంలో కొనసాగిన విధంగానే మా వైపు నుంచి శాంతియుత వాతావరణాన్ని కొనసాగించేందుకు కృషిచేస్తాం.ప్రభుత్వం వైపు నుంచి కూడా గతంలో వ్యవహరించిన విధంగానే ఉండాలని కోరుతున్నాం.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న శాంతియుత వాతావరణాన్ని భంగం చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది.ఇటువంటి ప్రయత్నాలకు వ్యతిరేకంగా అన్ని పార్టీలు, అన్ని సామాజిక వర్గాలు, సంఘాలు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామికవాదులు ముక్త కంఠంతో కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరుతున్నట్లు మావోయిస్టు అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ విడుదల అయ్యింది.

# కాంగ్రెస్ మోసపు పూరిత హామీలతో తెలంగాణలో అధికారంలో వచ్చింది

మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని.. ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయకుండా జూబ్లీహిల్స్‌లో తమ అభ్యర్థిని గెలిపించాలంటూ మంత్రులు ప్రచారం చేయడం సిగ్గు చేటని పేర్కొన్నారు. ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే రేషన్ బియ్యం ఆగిపోతుందని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. తాము ఎలాంటి సర్వే చేయకపోయినా.. తమ అభ్యర్థి లంకల దీలీప్ రెడ్డికి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. అజహరుద్దీన్‌కి మంత్రి పదవి ఇవ్వడం తమకు రాజకీయంగా ప్లస్ పాయింట్ అయిందని అన్నారు. ఇక నగరంలో మెట్రో విస్తరణకు సంబంధించి ఇప్పటివరకు రాష్ట్రం నుంచి ఎలాంటి ప్రతిపాదన రాలేదని.. అదే విధంగా ఎల్ అండ్ టి నుంచి ప్రభుత్వం టేకోవర్ చేసిన కొత్త డిపిఆర్ ఇంకా పంపలేదని తెలిపారు.



# 'కూటమిలో పప్పు, తప్పు, అప్పు': సీఎం యోగి

దర్భంగా: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇండియా కూటమిపై తీవ్ర విమర్శలు చేశారు. సోమవారం బీహార్‌లోని దర్భంగాలో జరిగిన బహిరంగ ర్యాలీలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్, ఆర్జేడీల పనితీరును దుయ్యబట్టారు. వారి పాలనలో రాష్ట్రంలో ఏమి జరిగిందో గుర్తు చేశారు. ఆర్జేడీ–కాంగ్రెస్ కూటమిపై విమర్శల బాణాన్ని ఎక్కుపెట్టిన సీఎం యోగి.. వారి గత పాలనలో పేదలకు ప్రాథమిక అవసరాలు, సంక్షేమ ప్రయోజనాలు అందకుండా పోయాయని ఆరోపించారు. 2005కి ముందు కాంగ్రెస్, ఆర్జేడీ పాలనలో రాష్ట్రంలోని పేదలు అనారోగ్యానికి గురైతే, వైద్య సదుపాయాలు లేక బాధపడుతూ చనిపోయేవారని అన్నారు. మహాత్మాగాంధీ చెప్పిన మూడు కోతులు కథను గుర్తు చేస్తూ, నేడు ఇండియా కూటమిలో పప్పు, తప్పు, అప్పు అనే మూడు కొత్త కోతులు ఉన్నాయన్నారు. వాటి గుణాలను వివరిస్తూ పప్పు నిజం మాట్లాడలేదని, తప్పు సరైనది చూడలేదని, అప్పు నిజం వినలేదని అన్నారు. ఈ నేతలు ఎన్డీఏ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులను చూడలేరు, వినలేరు, మాట్లాడలేరని, అందుకే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని యోగి ఆరోపించారు.

# ఫీజు రియంబర్స్మెంట్ కై ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న బందుకు ఎస్ఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

**ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి తొమ్మిది వవందల కోట్ల రూపాయల ఫేస్ రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి**

**-విద్యార్థుల భావిషత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చలగటం ఆడడం తగదు తక్షణమే విడుదల చేయకపోతే నిరసన ఉద్యమాలు తీవ్ర స్థాయికి చేరుతాయి**

**-నిరవధిక సమ్మెకు మద్దతుగా విద్యా సంస్థల బంద్ లో ఎస్ ఎస్ ఎఫ్ బాగాస్వామ్యం అయ్యింది**

**-సైంటిపిక్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య**



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలి, సమ్మె చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో చర్చించి సమస్య పరిష్కరించాలినీ కోరుతూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో విద్యార్థి నేతలు బైక్ ర్యాలీ నిర్వహించి, విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సైంటిపిక్ స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బాన్సువాడ వేదాంత్ మౌర్య మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థులపై కాంగ్రెస్ ప్రభుత్వ వివక్ష కారణంగా లక్షలాది విద్యార్థులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యార్థులు, తల్లి తండ్రులు,విద్యార్థి సంఘాలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలని కోరుతుంటే ప్రభుత్వం మాత్రం ఏమి పట్టనట్లు నిరక్ష్యంగా వ్యవహరిస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. 12 వందల కోట్ల ఫీస్ రియంబర్స్మెంట్ పెండింగులో ఉన్న విషయం తెలిసిందే కావున గత నెలలో దశల వారీగా నిధులు విడుదల చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం 3 వందల కోట్లు మాత్రమే మంజూరు చేసి మొండి చెయ్యి చూపించి మాట నిలబెట్టుకోలేదని మండి పడ్డారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు పడుతున్న బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ అంశంలో తక్షణమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు మరియు అన్ని విద్యార్థి సంఘాలు పాల్గొనడం జరిగింది.



## బీరంగూడలో అయ్యప్ప స్వామి దేవాలయం

**భూమి పూజ లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్..**

**కోటి 35 లక్షల రూపాయల వ్యయంతో ఆలయ నిర్మాణం**

అమీన్పూర్ : అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గుట్ట పైన ఒక కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మించబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, అయ్యప్ప భక్తుల సమక్షంలో వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య ఎమ్మెల్యే జిఎంఆర్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో నూతన దేవాలయాల నిర్మాణాలు ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంగా సొంత నిధులతో 200 కు పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణానికి భక్తులందరూ విరివిగా విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, సీఐ నరేష్, అయ్యప్ప భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ గణేష్ గడ్డ దేవస్థానంలో త్రాగునీటి ప్లాంట్‌ను ప్రారంభించిన ఆలయ చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవస్థానంలో నిత్య అన్నదానం సందర్భంగా భక్తులకు త్రాగునీరు ఇబ్బంది లేకుండా రెండవ త్రాగునీటి ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసిన ధాతలు రుద్రవరం గ్రామ సిద్ధంశెట్టి నవీన్,రజినీకాంత్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చేర్మెన్ హరిప్రసాద్ రెడ్డి,సభ్యులు రుక్మారెడ్డి,నర్సింహాగౌడ్, లచ్చిరెడ్డి, ముకుందరెడ్డి, నాగరాజు గౌడ్, జ్ఞానేశ్వర్, మధుసూదనరెడ్డి, నర్సింహారెడ్డి, మంజుల, కృష్ణవేణి గౌడ్, సంతోష్ పంతులు, అయ్యప్ప పంతులు, మధు పంతులు,ఈశ్వర్, సుధాకర్, నందిశ్వర్, ప్రభు పాల్గొన్నారు.

## గణితంలో మొహమ్మద్ ఇమామ్ పాషాకు పీహెచ్ డీ



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, గణిత శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి మొహమ్మద్ ఇమామ్ పాషా డాక్టరేట్ కు అర్హత సాధించారు. వివిధ రకాల మెట్రిక్ స్థలాలలో స్థిర, జతచేయబడిన స్థిర బిందువుల ద్వారా వినియోగంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సంక్లిష్ట గణిత సమస్యలను పరిష్కరించడంలో స్థిర-బిందువు సిద్ధాంతం, దాని వినియోగంపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇమామ్ పాషా సమగ్ర సమీకరణాలు, భిన్న అవకలన సమీకరణాలు, మాతృక సమీకరణాల వ్యవస్థలు, హోమోటోపీ సమస్యలను విస్తరించి ఉన్న అనువర్తనాలతో స్థిర, జతచేయబడిన స్థిర పాయింట్ పరిష్కారాలను నిర్ణయించడానికి వినూత్న పద్ధతులను అన్వేషించినట్టు తెలిపారు. ఈ అధ్యయనం వివరణాత్మక ఉదాహరణల ద్వారా ఒక నూతన విధానాన్ని అందిస్తుందని, దాని ప్రభావం, వాస్తవిక ప్రపంచ ఔచిత్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. గణిత విశ్లేషణ, కంప్యూటర్ సైన్స్, అనువర్తిత గణితం వంటి రంగాలలో స్థిర బిందువు సిద్ధాంతం చాలా విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉందని, డాక్టర్ ఇమామ్ పాషా యొక్క అధ్యయనం దాని అవగాహన, ప్రయోజనానికి గణనీయమైన విస్తృతిని జోడిస్తోందని వివరించారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



## అమీన్‌పూర్ గ్రామంలో ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న కాట దంపతులు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్‌చెరు నియోజకవర్గంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని అలరించిన ఈదమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అమీన్‌పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన కాట దంపతులు, గ్రామ ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి, సమృద్ధి మరియు శాంతి సౌభ్రాత్రల కోసం ప్రత్యేకంగా ప్రార్థించారు. గ్రామ ప్రజలు, మహిళా సంఘాలు, స్థానిక యువత పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు.



## జూబ్లీహిల్స్‌లో సునీత గోపీనాథ్ గెలుపే మా లక్ష్యం

**ఆలోచించి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

వాయిస్ టుడే న్యూస్, నవంబర్ 03 మేడిపల్లి : జూబ్లీహిల్స్ లో ఉపా ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, పిర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, మాగంటి సునీత గోపినాథ్ గెలుపే లక్ష్యంగా LB నగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, హరికృష్ణ, పిర్జాదిగూడ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, కిరణ్ నాయక్, నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ, ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది.

## చిట్యాల వెంచర్లలో పది శాతం భూమిని గ్రామ పంచాయతీ కీ రిజిస్ట్రేషన్ చేయాలి

**మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి**



నాచారం (వాయిస్ టుడే ):గుండ్రంపల్లి గ్రామం ఉన్న అన్ని వెంచర్ లలో 10% ల్యాండ్ ను గ్రామ పంచాయతీ కీ రిజిస్ట్రేషన్ చేసి గ్రామ సభ లో ప్రజలకు చూపించాలని మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం విలేకరుల తో మాట్లాడుతూ గ్రామం లో ఉన్న అన్ని వెంచర్ లలో అక్రమంగా అదనపు భూమి నీ కూడా ప్లాట్ లుగా చేసి అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. పలుమార్లు ఎంపిడిఓ, డి ఎల్ పి ఓ,కలెక్టర్ లకు గ్రీవేన్స్ డే లో ఎన్ని సార్లు ఫిర్యాదు లు చేసిన కూడా ఫలితం లేకుండ పోయింది.గుండ్రంపల్లి గ్రామానికి అన్ని వెంచర్ లలో కలిపి పది శాతం భూమి సుమారు 60 ఎకరాలు రిజిస్ట్రేషన్ చేయవలిసి ఉంది.ఈ భూమి గ్రామంలోని ఎన్నో అవసరాలకు ఉపయోగ పడుతుంది అని ఆయన అన్నారు.ఇప్పటికైనా అధికారులు పది శాతం భూమిని వెలికి తీసి గ్రామ అవసరాలకు వినియోగించాలని మాజీ సర్పంచ్ ఏసిరెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

## తమ జీవిత లక్ష్య సాధన కోసం మానసికంగా మరియు శారీరకంగా ఎదగాలి"..

**వైష్ణవి గ్రూప్ ఒఫ్ స్కూల్స్ చైర్మన్, మహమ్మద్ కబీర్**



హైదరబాద్ మదీన పబ్లిక్ స్కూల్, హిమాయత్ నగర్ లో జరిగిన ఫస్ట్ చాలెంజింగ్ ఓపెన్ నేషనల్ టైక్వాండో చాంపియన్ షిప్ కాంపిటీషన్, చాలెంజెర్స్ టైక్వండొ అకాడెమీ జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ఇర్ఫాన్ ఇస్మాయిల్ అధ్వర్యం లో ఈ నెల 2వ తారీఖున జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా పాల్గొన్న వైష్ణవి గ్రూప్ ఒఫ్ స్కూల్స్, చైర్మన్ మొహమ్మద్ కబీర్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు తమ జీవిత లక్ష్య సాధన కోసం మానసికంగా మరియు శారీరకంగా ఎదగాలని, ఆత్మ విశ్వాసంతో ముందడుగు వేయడం కోసం చదువుతో పాటు టైక్వాండో కూడా అభ్యసించడం ఆత్మ రక్షణకు ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. అబ్దుల్ రజాఖ్, ఆక్టర్, యుట్యుబర్, గోల్డెన్ హైదరబాదీస్, డా. సుభీర్ ఖాన్, చైర్మన్, ఎస్.ఎస్.ఎం.పి. స్పోర్ట్స్ అకాడెమి, సీమబ్ అజీం బ్రాంజ్ మెడలిస్ట్, వర్ల్డ్ స్ట్రెంగ్తెనింగ్ చాంపియన్ షిప్, 2023 ముఖ్య అథిధులుగా పాల్గొన్నారు. ముఖ్య అథిధుల చేత విజేతలకు బహుమతులు అందచేశారు.

## ముద్దగౌని సతీష్ గౌడ్ సేవలు అభినందనీయం: సీఐ మహేష్




ఎల్బీనగర్, వాయిస్ టుడే: మాలధారణ చేసిన వందలాదిమంది స్వాములకు నిత్యాన్నదానం చేయడం అభినందనీయమని వనస్థలిపురం సిఐ టి.మహేష్ అన్నారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం అధ్యక్షులు, శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వందలాదిమంది శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనస్థలిపురం సీఐ మహేష్ హాజరై స్వాములకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. అంతకుముందు సీఐని అధ్యక్షులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాలధారణ చేసిన వందలాదిమంది స్వాములకు ప్రతి సంవత్సరం నిత్యాన్నదానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి చేస్తున్న సేవా కార్యక్రమాల పట్ల సీఐ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు కోసం పరమేశ్వర్ రెడ్డి ప్రచారం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. సోమవారం సాయంత్రం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రెహమత్ నగర్ తదితర ప్రాంతాల్లో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు.రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని పరమేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఉప్పల్ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ గారు,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కాప్రా సాయి గౌడ్,జమీలా బేగం,పర్వతాలు,నూతుల కంటి రాజు,ముత్యాల బాబు,బాలరాజ్ ఫసి దుద్దీన్,మనోహర్,ఉపేందర్ రెడ్డి,జానీ తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జూబ్లీహిల్స్ లో ఎన్నికల ప్రచారం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ లోని రెహమంత్ నగర్ లో ప్రతి గల్లి,వాడ తిరుగుతూ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ,ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలసి ప్రచారం నిర్వహించారు.





## పాఠశాల పరిరక్షణకై సన్నాహక సమావేశం

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉందన్న కారణంతో పాఠశాల ని ఖాళీ చేయాలని తెలంగాణ పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ వారు ఇచ్చిన నోటీసును దృష్టిలో ఉంచుకొని సామాజిక వేత్తలు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల పరిరక్షణకై సోమవారం పాఠశాల ప్రాంగణంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పాఠశాలకు శాశ్వత భవనానికై పోరాటం చేయాలని సమిష్టిగా నిర్ణయం తీసుకున్నారు.



ఆ నిర్ణయానికి అనుగుణంగా కార్యాచరణ మొదలు పెడతామని వక్తలు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న సామాజికవేత్తలు కానుగంటి రవి, ప్రవీణ్ లాల్, టి పి సి సి కార్యదర్శి లక్ష్మీనారాయణ, బాలల హక్కుల పరిరక్షణ వేదిక కన్వీనర్ భాగ్యలక్ష్మి, తల్లుల సంఘం రాహుల్ నాయక్, రోహన్ నాయక్ పాఠశాల శ్రేయోభిలాషి బ్రహ్మాజీ బాబు, ప్రవీణ్ కుమార్, సి ఆర్ పి ఎఫ్ కరుణాకర్, బీజేపీ దళిత మోర్చా ఉపేందర్ యాదవ్, బిజెపి డివిజన్ ప్రెసిడెంట్ సయ్యద్ గౌస్ అలీ, విద్యార్థులు తల్లిదండ్రులు బస్తీ వాసులు పాల్గొన్నారు.



## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జాగృతి రాష్ట్ర నాయకులు గొరిగే నరసింహ కురుమ

సికింద్రాబాద్/మేడిపల్లి, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ చెంగిచెర్ల ఆర్టీసీ కాలని లో కెమిడి పాండు కురుమ గృహప్రవేశం కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జాగృతి రాష్ట్ర నాయకులు గొరిగే నరసింహ కురుమ తన అనుచరులతో కలిసి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కెమిడి పాండు కురుమ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొరిగే నర్సింహా కురుమ మాట్లాడుతూ... నూతన గృహం నిర్మించుకోవాలని ప్రతి ఒక్క వ్యక్తి కలగా ఉంటుందని ఆ కలను సాకారం చేసుకోవడానికి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటేనే తప్ప నూతన గృహ నిర్మాణం చేపట్టలేమని నూతన గృహం నిర్మాణం చేసుకున్న కెమిడి పాండు కురుమను అభినందించారు. ఈ కార్యక్రమంలో జోగు సోమలింగం కురుమ, కెమిడి సత్యనారాయణ కురుమ, కుమార్, వినయ్, దయాకర్ పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి రోడ్డు పక్కన మృతి చెందిన సంఘటన నాచారం పోలీసు స్టేషన్ పరిధి లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ప్రకారం నాచారం పోలీసు స్టేషన్ పరిధిలోని పారిశ్రామిక ప్రాంతంలో రక్తపు మడుగులో ఓ వ్యక్తి పడి ఉన్న ట్లు స్థానికులు ఇచ్చిన సమాచారంతో సంఘటనా స్తలానికి వెళ్లిన పోలీసులు వెంటనే 108 అంబులెన్స్కు సమాచారం అందించారనీ, అంబు లెన్స్ సిబ్బంది అతనికి చికిత్స అంది స్తుండగానే అతడు మృతి చెందాడనీ, అతని వివరాలు సేకరించిన పోలీ సులు ఉప్పల్ కళ్యాణపురిలో నివాసముండే మురళీ కృష్ణ(45)గా గుర్తించానన్నారు. మురళీ కృష్ణ భార్య కొయ్యడ తులసీ రత్నం ఇచ్చిన సమాచారం మేరకు సరూర్ నగర్ జిల్లెల గూడకు చెందిన మురళీ కృష్ణ తన భార్యా పిల్లలతో వచ్చి ఉప్పల్ కళ్యాణిపురిలో నివాసముంటున్నాడనీ, మురళీ కృష్ణ కూలిపనులు చేస్తుండగా, ఆయన భార్య అదే ప్రాంతంలో ఓ ఇంట్లో కేర్ టేకర్ గా పనిచేస్తుంది. ఈనెల 2న మురళీ కృష్ణ తన సోదరుడుని కలిసేందుకు జిల్లెల గూడకు వెళ్లాడని ,అదే రోజు రాత్రి 11 గంటలకు తమ మేనల్లుడు ఫోన్ చేసి తాను సోమవారం ఇంటికి వస్తానని చెప్పాడని మురళీకృష్ణ భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో వెల్లడించారు. అయితే సోమ వారం ఉదయం 6గంటలకు నాచారం పారిశ్రామిక వాడలోని తెలంగాణా ఫుడ్స్ రోడులో మురళీకృష్ణ రక్తప మడుగులో పడి ఉన్నట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. 108 అంబు లెన్స్ సిబ్బంది చికిత్స అంది స్తుండగా మృతి చెందాడని పోలీసులు తెలిపారు. అతని ము ఖం,ఎడమ చేయి, వెన్నుముకపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మురళీ కృష్ణ భార్య ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు నాచారం పోలీ సులు తెలిపారు.

# బీబీనగర్ ఏయిమ్స్‌లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలి

**- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**బీబీనగర్ ఎయిమ్స్ సందర్శించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే ప్రతినిధి ):- ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తుందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా సోమవారం తెలంగాణలోని బీబీనగర్ ఆలిండియా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ మెడికల్ సైన్స్ (ఎయిమ్స్) పాలక మండలి సభ్యుడు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సందర్శించి %చీజజ%కీ సంబందిచినటువంటి కాంట్రాక్టర్ అలాగే బిల్డింగ్లను పర్యవేక్షిస్తున్నటువంటి హైట్స్ అనే సంస్థ ప్రతినిధులతో సమీక్షా నిర్వహించి, ఇట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. అభివృద్ధి కార్యక్రమాలు ఫలితంగా చేపట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. అలాగే నియామకాలకు సంబంధించి పారదర్శకంగా జరగాలని అట్టి జాబ్స్ లలో లోకల్ వాళ్లకి కచ్చితంగా ఎక్కువగా ప్రిఫరెన్స్ ఇవ్వాలని వారికి సూచించడం జరిగినది. భువనగిరి పార్లమెంటు స్థాన పరిధిలో ప్రతి ఆసుపత్రికి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం నుండి అధిక నిధులు మంజూరు చేసిందని, సంబంధిత సిబ్బంది వైద్య అధికారులు అందుబాటులో ఉండి నిరుపేదలకు మెరుగైన వైద్య సౌకర్యము అందించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యా,వైద్యంకు పెద్దపీట వేస్తుందని, నిరుపేదలకు అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. అంతకు ముందు నూతనంగా ఎయిమ్స్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ అమితా అగర్వాల్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఏ ఎం ఎస్ డైరెక్టర్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి,1. అగ్నిమాపక కేంద్రం,2. %ూ××మీ% బీబీనగర్ వద్ద అన్ని బస్సులను ఆపడానికి,3. ఉప్పల్ నుండి ఎయిమ్స్ బీబీనగర్ కు ప్రత్యేక బస్సు కొసం విన్నవించారు. అందుకు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడారు.



## ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 9000కోట్లు తక్షణమే విడుదల చేయాలి

### ఫీజు బకాయిలు అడిగితే విజిలెన్స్ దాడులు హేయమాలిన చర్య....

### తెలంగాణ బి.సి స్టేట్ ప్రెసిడెంట్ డా.అంజి యాదవ్....

సికింద్రాబాద్, అక్టోబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించమని అడిగితే ప్రైవేట్ కళాశాలపై ప్రభుత్వం విజిలెన్స్ దాడులు నిర్వహించడం హేయమాలిన చర్య అని, ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 9,000 కోట్లను విడుదల చేయాలని ఐక్య విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సోమవారం తెలంగాణ బి.సి స్టేట్ ప్రెసిడెంట్ డా.అంజి యాదవ్ ఆధ్వర్యంలో ఐక్య విద్యార్థి సంఘాలు నిరసన తెలియజేశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో తెలంగాణ బి.సి స్టేట్ ప్రెసిడెంట్ డా.అంజి యాదవ్, పలువురు ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. తెలంగాణలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కేవలం ఇది ప్రైవేటు కళాశాల సమస్య కాదు యావత్తు తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తని అన్నారు. నిధులు విడుదల పై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి గ్యారంటీ లేకపోవడం విద్యా రంగం పై ప్రభుత్వ పాధన్యతలేమీనీ తెలుపుతుందని అన్నారు. నవంబర్ 03 నుండి నిరవధిక సమ్మె నోటీస్ ఇచ్చిన యాజమాన్య సంఘాలతో చర్చించకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల జాబియం వల్ల బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల చేయాలని కోరారు లేనిపక్షంలో ఐక్య విద్యార్థి సంఘాలు దశల వారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నక్క శ్రీశైలం యాదవ్ ,పూదరి హరీష్ గౌడ్, మినుకూరి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఎల్ మూర్తి, ఆర్ ఎన్ శంకర్, గద్దల అంజిబాబు,కొమ్ము శేఖర్, వలిగొండ శ్రీనివాస్, బూడిద ప్రవీణ్ మాదిగ, బొల్లు నాగరాజు యాదవ్ వేదాంత మౌర్య, యాదగిరి, రమేష్, వెంకట్ చంద్రకాంత్, సూర్యప్రకాష్, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.




## ప్రైవేట్ విద్యాసంస్థల సమ్మెకు మద్దతుగా విద్యా సంస్థల బంద్ నిర్వహణ

### జార్జి రెడ్డి పిడిఎస్యు బైక్ ర్యాలీ....

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ నిధులు వెంటనే విడుదల చేయాలని సమ్మె చేస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాలతో చర్చించి సమస్య పరిష్కరించాలినీ కోరుతూ జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థి నేతలు బైక్ ర్యాలీ నిర్వహించి, విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్.ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ లు మాట్లాడుతూ తెలంగాణలో విద్యార్థుల పై తెలంగాణ ప్రభుత్వ వివక్ష కారణంగా లక్షలాది విద్యార్థులు రోడ్లపైకి రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యార్థులు, తల్లి తండ్రులు, విద్యార్థి సంఘాలు, కళాశాలల యాజమాన్యాలు విద్యార్థుల పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ నిధులు విడుదల చేయాలని కోరుతుంటే ప్రభుత్వం మాత్రం ఏమి పట్టనట్లు నిరక్ష్యంగా వ్యవహరిస్తుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. గత నెలలో దశల వారీగా నిధులు విడుదల చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని మండి పడ్డారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో విద్యార్థుల పడుతున్న బాధను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల విద్యార్థి ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ నేతలు సంతోష్, భగత్, విజయ్, బాలకృష్ణ, కార్తీక్, నజీర్, చేతన్, వీరబాబు,వెంకటేష్, మధు,హరీష్, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



# చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**- వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర పశు సంవర్తక శాఖ మంత్రి శ్రీహరి**






యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... (వాయిస్ టుడే నవంబర్ 3 ):- చేప పిల్లలు చెరువులకు చేరేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సంబంధిత అధికారులకు సూచించారు. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి సోమవారం హైదరాబాద్ నుంచి మత్స్య శాఖపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. చేపల పంపిణీ టెండర్ల ఫైనల్ చేయడం, చేపల పంపిణీ పర్యవేక్షణ ఇతర శాఖల అధికారుల నియామకం, యాక్షన్ ప్లాన్ తయారీ తదితర అంశాల పై రివ్యూ నిర్వహించిన మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి మాట్లాడుతూ....122 కోట్ల 22 లక్షల ఖర్చు చేసి 83 కోట్ల చేప పిల్లలను ,10 కోట్ల రొయ్య పిల్లలను 26 వేల 357 నీటి వనరులలో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి తెలిపారు. చేపలు పంపిణీ కార్యక్రమం ఇప్పటికే ఆలస్యమైందని, నవంబర్ 20 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు నీటి వనరులలో చేప, రొయ్య పిల్లల విడుదల పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమం అమలులో చాలా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని, కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల కార్యక్రమం వేగవంతం గా పూర్తి చేయాలని, ప్రస్తుత సమయంలో నీటి వనరులలో చేపలు విడుదల చేస్తేనే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. టీ-మత్స్య యాప్ లో చేప పిల్లల వివరాలు సరఫరాదారుల వివరాలు రవాణా చేసే వాహనం సంపూర్ణ వివరాలను మత్స్య శాఖ అధికారి పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. చేప పిల్లల పంపిణీ కార్యక్రమం పూర్తి స్థాయిలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి నీటి వనరుల దగ్గర ఎన్ని చేప పిల్లలు విడుదల చేస్తున్నామో వివరాలు తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. చేప పిల్లల కార్యక్రమం ఆలస్యం అవుతున్న కొద్దీ మత్స్యకారులు ఇబ్బందులకు గురవుతారని, ఆ అంశాన్ని అధికారులు దృష్టిలో ఉంచుకోవాలని మంత్రి సూచించారు. రాబోయే 18 రోజుల పాటు చాలా కీలకంగా ఉంటుందని అన్నారు. గతంలో ఉన్న అభియోగాలను పూర్తిగా తొలగించేలా పారదర్శకంగా ఈ కార్యక్రమం జిల్లాలో నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. చేపల పంపిణీ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. చేపల విడుదల సమాచారం సంబంధిత మత్స్యకార సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులకు అందించాలని,చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు వాటి విక్రయానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ స్థలాలలో చేపల స్టాల్స్, ఫిష్ మార్కెట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, జిల్లామత్స్య శాఖ అధికారి రాజారాం సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# అధికారులు వేధింపులు ఆపాలి

**బిల్డర్ల సమస్యల పరిష్కారానికై జిహెచ్ఎంసి విధివిధానాల రూపొందించాలి.....**

**అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించాలి...**

**సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్....**

**డిప్యూటీ మేయర్ దంపతులకు వినతిపత్రం**



సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి):సికింద్రాబాద్ నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారుల నుండి నిరంతర వేధింపులు, ఒత్తిడులు ఎదురవడం వల్ల బిల్డర్స్ తమ వృత్తిని గౌరవంగా కొనసాగించడం కష్టతరమైందనీ, ప్రస్తుతం వ్యాపారం కన్నా మనుగడ కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ, బిల్డర్లు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, తమ సమస్యల పరిష్కారానికి జిహెచ్ఎంసి స్పష్టమైన విధి విధానాన్ని ప్రకటించాలని సికింద్రాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు సోమవారం బిల్డర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను పేర్కొంటూ గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి లను అసోసియేషన్ ప్రతినిధులు డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో దాదాపు 90 శాతం బిల్డర్లు ఇక్కడే పుట్టి పెరిగిన వారేనని, ఈ ప్రాంత అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేశామని చెప్పారు. అయితే, మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా ఉండటంతో పాటు, బ్లాక్‌మెయిలర్లు, జిహెచ్ఎంసి, రిజిస్ట్రేషన్ విభాగం, విద్యుత్ శాఖల నుండి వచ్చే ఒత్తిడుల వల్ల తమ పరిస్థితి దయనీయంగా మారిందని వివరించారు. సికింద్రాబాద్ లో భూముల ఎక్కువ భాగం రైల్వే ఉద్యోగుల స్వంతమైనవిగా, బహుళ యజమానుల మధ్య పంచుకోబడిన చిన్న ప్లాట్లుగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో G+5 భవనాల నిర్మాణం తప్ప వేరే ప్రత్యామ్నాయం లేకపోవడంతో, అటువంటి నిర్మాణాలకు జిహెచ్ఎంసి స్పష్టమైన, ఆచరణాత్మక విడి విధానాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి అవసరమైతే అదనపు రుసుములు విధించవచ్చని, లేదా నిర్దిష్ట నిర్మాణ మార్గదర్శకాలు జారీ చేయవచ్చని పేర్కొన్నారు. అనవసర వేధింపులకు ముగింపు పలికి, స్పష్టమైన పరిష్కారాన్ని ఇవ్వాలని వారు అభ్యర్థించామన్నారు. తమ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడానికి సీఎం దృష్టికి తీసుకెళ్లాలని, జిహెచ్ఎంసి, విద్యుత్ శాఖ, హెచ్ఎండిఏ, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులతో కూడిన సంయుక్త సమావేశాన్ని డిప్యూటీ మేయర్ నాయకత్వంలో నిర్వహించాలని కోరారు.



## విద్యా కాషాయీకరణను వ్యతిరేకించండి: పి డి ఎస్ యు

**ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేటు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్న పాలకులు: కొండ నాగేశ్వర్**

**ఘనంగా పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ 23వ మహాసభలు**

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యా కాషాయీకరణను వ్యతిరేకించాలని పిడిఎస్ యు సూచించింది. ఈ మేరకు సోమవారం విద్యానగర్లోని మార్క్స్ భవన్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ 23వ మహాసభలు ఘనంగా నిర్వహించారు. పి డి ఎస్ యు హైదరాబాద్ అధ్యక్షులు ఎస్ రాకేష్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం, కార్యదర్శి హరీష్ అమరవీరులకు సంతాపాన్ని ప్రకటించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కొండ నాగేశ్వర్ మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యను పాలకులు నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు కార్పొరేట్ విద్యను ప్రోత్సహిస్తున్నారనీ, పేద బడుగు బలహీన వర్గాల చెందిన విద్యార్థులకు చదువులకు దూరం చేయడమే పాలకవర్గ కుట్రలు అని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల్లో టీచింగ్,నాన్ టీచింగ్ నియామకాలు జరపకుండా కాలయాపన జరుపుతున్నారన్నారు. విద్యార్థులకు రావాల్సిన ఫెల్లో షిప్పులను విడుదల చేయకుండా ప్రభుత్వాలు జాప్యం చేస్తా ఉన్నాయి అని అన్నారు. పి డి ఎస్ యు మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ , హనుమేష్ మాట్లాడుతూ. దేశంలో ఫాసిజం పేరుతో ప్రజలను విడదీస్తున్న పాలకవర్గ కుట్రలను విద్యార్థులు ప్రతిఘటించాలన్నారు.

పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ హైదరాబాద్ 23వ మహాసభలో నూతన కమిటీ నీ ప్రకటించారు. అధ్యక్షులుగా రాకేష్ ప్రధాన కార్యదర్శిగా హరీష్ తో పాటు 23 మంది సభ్యులను సభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ముగింపు ఉపన్యాసం కేఎస్ ప్రదీప్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇవ్వడం జరిగింది. ఈ మహాసభకు వివిధ యూనివర్సిటీల విద్యార్థులు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రతిపాదికన రోడ్డు విస్తరణ చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలి

**అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి**

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రతిపాదికన చేపట్టి రోడ్డు ప్రమాదాలు అరికట్టి, ప్రజల ప్రాణాలను కాపాడాలని అడ్వికేట్ జేఏసీ కన్వీనర్ పులి గారి గోవర్ధన్ రెడ్డి సూచించారు. ఈ మేరకు సోమవారం చేవెళ్ల బస్సు ప్రమాదంపై స్పందిస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్ నగరం నుండి కర్ణాటక రాష్ట్రానికి వెళ్లే రహదారిలో మన్నెగూడ చౌరస్తా వరకు 30 పైచిలుకు మూలమలుపులు ఉన్నాయని ప్రతిరోజు యాక్సిడెంట్లు జరుగుతూనే ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఇరుకుగా ఉన్న రహదారులను గుర్తించి వెంటనే యుద్ధ ప్రతిపాదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. ప్రజలు ఉద్యమించే వరకు రాజకీయాలతో కాలం గడపడం మాని సంతాపాలు తెలపడం కాకుండా రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాల కంటే మించింది లేదని ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలని కోరారు.

## యువనేత విద్యావంతుడు నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



కూకట్ పల్లి, నవంబర్ 3(వాయిస్ టుడే): ప్రతిష్టాత్మక జూబ్లీహిల్స్ ఓపెన్ ఇక అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత టిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా సోమవారం ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం మధురా నగర్ డివిజన్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చదువుకున్న వ్యక్తి , సేవా భావం ఉన్న వ్యక్తిని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాలలో విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్ ,మేకల రమేష్, కుక్కల రమేష్ ,సతీష్ గౌడ్ ప్రవీణ్ కుమార్ , మోయినుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు , జమీర్ ,జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(వాయిస్ టుడే): దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ గ్రామంలో శ్రీ గణేషస సుబ్రహ్మణ్య సహిత ఉమారామ లింగేశ్వర దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ఈ సందర్భంగా దేవస్థాన అర్చకులు మంత్రోచ్ఛరణతో భూపతి రెడ్డి ఆశీర్వదించడం జరిగింది మరియు కమిటీ సభ్యులు భూపతి రెడ్డి మెమెంటో తో సత్కరించినారు.

## వాణిజ్య పన్నుల శాఖలో అద్దె వాహనాల వేతనాలు వెంటనే చెల్లించాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య**

హైదరాబాద్:- అక్టోబర్ 03బీ (వాయిస్ టూ డే): ప్రజా సంక్షేమ పాలనలో ఏమిటీ వెట్టిచాకిరి వాణిజ్య పన్నుల శాఖ అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాలు చెల్లించరా 9 నెలల వేతనాల బిల్లులు వెంటనే విడుదల చేయాలి అని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం విద్యానగర్‌లోని బీసీ భవన్ వద్ద వాణిజ్య పన్నుల శాఖ నిర్వహించే అద్దె వాహనాల డ్రైవర్లు నిరసన ప్రదర్శన నిర్వహించి ఎంపి కృష్ణయ్యను కలసి విన్నవించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 9నెలలుగా అద్దె వాహనాలు నడిపే డ్రైవర్ల వేతనాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లోని లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నా..వాటిని భర్తీ చేయకపోగా..మరో వైపు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు రావడం లేదని ప్రభుత్వాని అద్దె వాహనాలు నిర్వహించే డ్రైవర్లకు వేతనాలు ఇవ్వకుంటే..వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం అద్దెవాహనాల డ్రైవర్ల వేతనాలు నిలిపివేయడం సిగ్గుచేటని వమర్శించారు. వేతనాల బకాయిలతో ఆయా డ్రైవర్ల కుటుంబాలు పస్తులుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ..నూతన ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేయడం అభినందనీయమైనా..ఈ అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాల బకాయిలు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమని తెలిపారు.




ఇప్పటికైనా వారి బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, వాహనాలను సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రాంబాబు, గోవింద్, నవీన్, శ్రావణ్, సతీష్, ముజాహిద్, జానయ్య, అశోక్ , కుమార్, మురళి, నరసింహ, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి చెల్కాపూర్ రాజు, వలిమెల బాల్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి రూరల్ ఇన్స్పెక్టర్ నగిరి చంద్రబాబుకు కేంద్రీయ గృహ మంత్రిత్వ దక్షతా పథక్ పురస్కారం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... ( వాయిస్ టుడే ప్రతినిధి ):- రాచకొండ పోలీస్ కమిషనరేట్ లోని భువనగిరి రూరల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న నగిరి చంద్రబాబుకు తెలంగాణ రాష్ట్రం నుండి..అత్యంత విశిష్టమైన కేంద్రీయ గృహ మంత్రిత్వ దక్షతా పథక్...పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ నగరి చంద్రబాబు మాట్లాడుతూ తను ఎంపికకు కృషిచేసిన రాచకొండ పోలీసు ఉన్నతాధికారులకు..కేంద్రీయ మంత్రిత్వ శాఖ ఉన్నత అధికారులకు, భువనగిరి పోలీస్ ఉన్నత అధికారులకు, ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారి శక్తికి జే జేలు

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)...**

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళల క్రికెట్ ప్రపంచ కప్ లో భారత జట్టు చారిత్రక విజయం సాధించి ఐసీసీ మహిళల ప్రపంచ కప్ 2025 విజేతగా భారత్ నిలిచినందుకు గాను భారత మహిళ క్రీడాకారులకు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అభినందనలు తెలిపింది. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర అద్యక్ష, కార్యదర్శులు R. అరుణ జ్యోతి ,మల్లు లక్ష్మి లు ఒక ప్రకటన విడుదల చేశారు. హర్మన్‌ప్రీత్ కౌర్ నేతృత్వంలో భారత 'విమెన్ ఇన్ బ్లూ' జట్టు, 2025 ఐసీసీ మహిళల క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్‌లో సంచలన ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఓడించి, తొలిసారిగా ప్రపంచ కప్ టైటిల్‌ను కైవసంచేసుకొని, విజయం సాధించి భారత క్రీడా చరిత్రలో ఒక సువర్ణాధ్యాయంగా నిలిచిందన్నారు. ఈ చారిత్రక విజయం దేశవ్యాప్తంగా మహిళా క్రీడలకు, మరీ ముఖ్యంగా మహిళా క్రికెట్‌కు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుందని, భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం చేస్తుందని ఆశిస్తున్నామన్నారు.

**తొలి ప్రపంచ కప్ టైటిల్....**


గతంలో 2005, 2017లో ఫైనల్‌కు చేరుకున్నప్పటికీ, భారత్ కప్ గెలవలేక పోయినా ఈసారి సొంత గడ్డపై ఆడి, తమ కలని సాకారం చేసుకుని, దేశానికి తొలి మహిళల ప్రపంచ కప్‌ను అందించిందన్నారు. ముంబై లోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో, భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసిందన్నారు. అనంతరం దక్షిణాఫ్రికాను 246 పరుగులకే కట్టడి చేసి, 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. షఫాలీ వర్మ ఫైనల్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దీప్తి శర్మ ఆల్‌రౌండర్ గా అద్భుత ప్రదర్శన చేసిన దీప్తి శర్మ, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకుంది. క్రీడాకారిణిగా ఆమె రికార్డు సృష్టించింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వం, కీలక సమయాల్లో ఆమె తీసుకున్న సరైన నిర్ణయాలు జట్టును విజయతీరాలకు చేర్చాయి. స్మృతి మంధాన , రిచా ఘోష్ స్మృతి మంధాన టోర్నమెంట్ అంతా స్థిరంగా రాణించగా, రిచా ఘోష్ తన మెరుపు బ్యాటింగ్‌తో కీలక ఇన్నింగ్స్‌లు ఆడింది.



## అద్దె వాహనాల వేతనాలు వెంటనే చెల్లించాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్. కృష్ణయ్య**

సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): వాణిజ్య పన్నుల శాఖ లో తొమ్మిది నెలలుగా అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాలు చెల్లించలేదని, ప్రజా సంక్షేమ పాలనలో ఈ వెట్టిచాకిరి ఏమిటనీ, తక్షణమే వేతనాల బిల్లులు విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్‌లోని బీసీ భవన్ వద్ద వాణిజ్య పన్నుల శాఖ నిర్వహించే అద్దె వాహనాల డ్రైవర్లు నిరసన ప్రదర్శన నిర్వహించి ఎంపి కృష్ణయ్యను కలసి విన్నవించారు.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 9నెలలుగా అద్దె వాహనాలు నడిపే డ్రైవర్ల వేతనాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లోని లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నా వాటిని భర్తీ చేయకపోగా, మరో వైపు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు రావడం లేదని ప్రభుత్వాని అద్దె వాహనాలు నిర్వహించే డ్రైవర్లకు వేతనాలు చెల్లించుకుంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం అద్దెవాహనాల డ్రైవర్ల వేతనాలు నిలిపివేయడం సిగ్గుచేటని వమర్శించారు. వేతనాల బకాయిలతో ఆయా డ్రైవర్ల కుటుంబాలు పస్తులుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ..నూతన ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేయడం అభినందనీయమైనా ఈ అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాల బకాయిలు చెల్లించకపోవడం అత్యంత బాధాకరమనీ అన్నారు. ఇప్పటికైనా వారి బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, వాహనాలను సైతం నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రాంబాబు, గోవింద్, నవీన్, శ్రావణ్, సతీష్, ముజాహిద్, జానయ్య, అశోక్ , కుమార్, మురళి, నరసింహ, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి చెల్కాపూర్ రాజు, వలిమెల బాల్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## డివిజన్ సమస్యల పరిష్కారించాలని ప్రజావాణి ఫిర్యాదు చేసిన భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి.నాగిరెడ్డి

కూకట్‌పల్లి, నవంబర్ 3(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట్ సర్కిల్ భరత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యములో సోమవారం మూసాపేట్ జీహెచ్ఎంసీ లో ప్రజావాణి లో అధికారులకు కాలనీ వాసుల సమస్యలను పరిష్కారం నిమిత్తము వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బీ ఆర్ నాగేశ్వర్ రావు, జనరల్ సెక్రెటరీ బాబు రాజు, ట్రెసర్ నరేష్ కుమార్, భరత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిల్ల వెంకటేశ్ యాదవ్, జనరల్ సెక్రెటరీ మధు, ఎక్జిక్యూటివ్ మెంబెర్ వెంకటేష్ లు పాల్గొన్నారు.




## ప్రభుత్వ భూముల కబ్జాలపై బి ఆర్ ఎస్ నాయకుల నిరసన హాస్యాస్పదం

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్**

కుత్బుల్లాపూర్ నవంబర్3(వాయిస్ టుడే): ప్రభుత్వ భూముల కబ్జా పై నిన్న బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నిన్న పలు ప్రాంతాల్లో కాంగ్రెస్ నాయకులు కబ్జా చేసారని దాన్ని హైడ్రా పట్టించుకోవట్లేదని నిన్న నిరసన చెయ్యడాన్ని సిపిఐ గా ఆస్వాదిస్తున్నామని కానీ ఆక్కడే కాకుండా గత ప్రభుత్వ హయాంలో బి ఆర్ ఎస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,వారి అండతో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయ్యాయని వాటి పైన కూడా మాట్లాడాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శి స్వామి లు షాపూర్ నగర్ ఏఐటీసీ కార్యాలయంలో నేడు ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు చిత్తశుద్ధితో ప్రభుత్వ భూముల పరిరక్షణ కొరకు పనిచేయాలని కేవలం వ్యక్తిగతంగా లేక రాజకీయ ప్రచారం కోసం మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటారని ఇది దొంగలే దొంగలు అన్నట్టు ఉన్నదని కావున గత ప్రభుత్వ హాయంలో ఈ ప్రభుత్వ సహాయం లో జరుగుతున్న అక్రమాలపైన కూడా పోరాటం చేయాలని అన్నారు. హైడ్రాధికారులు కూడా స్పందించి గతంలో కూర్చున్న చోట్ల మల్ల నిర్మాణం జరుగుతున్నాయంటే వాటి వెనకాల గల కారణాలను ప్రజలకు వివరించాల్సినటువంటి బాధ్యత హైడ్రా కమిషనర్ రంగనాథ్ పైన ఉన్నదని, కుత్బుల్లాపూర్ లో పరికిచెరువు, చింతలచెరువు, ఏపీ ఎస్ ఎఫ్ సి భూములు, జగద్గిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ భూములు రక్షిస్తామని కూల్చివేతలు చేస్తామని చెప్పి నేడు పేద ప్రజల వద్దకు మాత్రమే వెళ్లి ఉన్న వాళ్ల అక్రమ నిర్మాణాలపై పోవట్లేదని, గతంలో కూర్చున్న చోట నేడు మళ్లీ నిర్మాణాలు కొనసాగిస్తున్నారని కాబట్టి హైడ్రా వెంటనే కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ నవంబర్ 3 ( వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా బోరబండ డివిజన్ లోని పెద్దమ్మ నగర్ అంబేద్కర్ నగర్ బస్తీలలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బొంగునూరి కిషోర్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని దీని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తప్పనిసరిగా గెలవాలని సూచించారు పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విద్యావంతుడు సేవా భావం కలిగినటువంటి మంచి వ్యక్తి అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎ ఆర్.సాదు యాదవ్ సంతోష్ కుమార్ గజా భాయ్ జగన్ ముదిరాజ్,మహిళా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్ & ఎడ్యుకేషన్ పనిచేయాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(వాయిస్ టుడే): 132 –జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ గ్రామంలోని గార్డెన్ బస్తీలో ఉప్పల హరి వేణు గోపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "దేవకీ కన్సల్టెన్సీ అబ్రోడ్ జాబ్స్ %ు% ఎడ్యుకేషన్" మరియు "దేవకీ ఇన్ఫ్రా సర్వీస్" మరియు "దేవకీ పార్లర్" కార్యాలయాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా "దేవకి కన్సల్టెన్సీ " అబ్రోడ్ జాబ్స్ %ు% ఎడ్యుకేషన్ పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, గార్డెన్ బస్తీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నీరుడు రాజేష్, సలహాదారులు జి. సత్యనారాయణ, కాలనీ వాసులు నర్సింగ్ రావు, ఉమామహేశ్వర్, ఎం.శ్రీనివాస్, సిహెచ్. సురేష్, సందీప్, భరత్, సాయి, మహేశ్వర్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు నల్ల ప్రసాద్, కుంట వేణు, నల్ల వేణు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ప్రియులకు డిసెంబర్ 19 నుండి బుక్ ఫేర్

**నవంబర్ 1 నుండి స్టాళ్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ....**

**హైదరాబాదు బుక్ ఫెయిర్ సొసైటీ....**




సికింద్రాబాద్, నవంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): పుస్తక ప్రియుల కోసం హైదరాబాద్ మహానగరంలో బుక్ ఫెయిర్ మొదలు మళ్ళీ కాబోతోంది, అందుకోసం హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీ సన్నాహాలు ప్రారంభిస్తుంది. ఈ సంవత్సరం బుకె ఫెయిర్లో సందర్శకులకు, స్టాల్ హోల్డర్లకు అన్ని ఏర్పాట్లు కమిటీ ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈ మేరకు 2025 డిసెంబర్ 19 నుంచి 29 వరకు జరిగే హైదరాబాద్ బుక్ఫెయిర్ గౌరవ సలహాదారులు జస్టిస్ బి. సుదర్శన్రెడ్డి, ఎం.ఎల్.సి. కోదండరాం, సీనియర్ ఎడిటర్ కె. శ్రీరామచంద్రమూర్తి, హైదరాబాద్ బుక్ఫెయిర్ కార్య నిర్వాహక సభ్యులు 38వ హెచ్బిఎఫ్ లోగోను ఆవిష్కరించారు. 11 రోజుల పాటు జరిగే ఈ వేడుకలో అన్ని రోజులలో మధ్యాహ్నం 1.00 గంట నుంచి రాత్రి 9.00 గంటల వరకు సందర్శకుల కు అనుమతి ఉంటుందన్నారు. బుక్ఫెయిర్లో పాల్గొనటానికి దరఖాస్తులను నవంబరు 1 నుంచి 30 వరకు అన్ని పని దినాలలో బాగ్లింగంపల్లి, ఎం. హెచ్. భవన్లోని హైదరాబాద్ బుకెఫెయిర్ కార్యాలయంలో మాత్రమే తీసుకుంటున్నారు. స్టాళ్ల కేటాయింపునకు డ్రా తేదీని తరువాత ప్రకటిస్తానన్నారు. ఈసారి మొత్తం 260 స్టాళ్లకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

హైదరాబాద్ బుక్ ఫెయిర్ 1987 లో మొదలయ్యింది. అప్పటి నుంచి ఈ వార్షిక కార్యక్రమానికి పుస్తక ప్రేమికుల ఆదరణ పెరుగుతోంది. మెట్రోపాలిటన్ నగరం అయిన హైదరాబాద్లో దేశం అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలకు ఇది ఒక ముఖ్యమైన సాహిత్య వేదికగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా జాతీయ స్థాయి ప్రచురణకర్తలు, పంపిణీదారులు 200 దాకా 260 స్టాళ్లల్లో తమ పుస్తకాలను ప్రదర్శిస్తారు. అన్ని రంగాల, అన్ని వయస్సుల ప్రజలు ప్రతి సంవత్సరం జరిగే ఈ పుస్తక ప్రదర్శన కోసం ఎదురుచూస్తూ ఉంటారు. డిజిటల్ యుగం అని పేర్కొంటున్న ఈ కాలంలో పుస్తకాల ప్రచురణ, పాఠకులు పెరగటం పట్ల సలహాదారులు తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. పుస్తకాల పట్ల అవగాహన పెంచడానికే కాకుండా, పుస్తకాలను పాఠకులకు అందుబాటులోకి తీసుకుని రావటానికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయి. పుస్తకావిష్కరణ కార్యక్రమాలు, నేను చదివిన, మెచ్చిన, నచ్చిన పుస్తకంటీ సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. బుక్ఫెయిర్ గ్రౌండ్లో బుక్ డొనేషన్కి అవకాశం కల్పించి, అలా వచ్చిన పుస్తకాలను ప్రజా గ్రంథాలయాలకు అందచేస్తున్నానన్నారు.



## చనిపోయిన మహిళ కార్మిక కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

కుత్బుల్లాపూర్ నవంబర్ 3(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం బాలనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "వెంకట రమన లామినేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ లో సోనీ కుమారి అనే కార్మికురాలు గత పదిహేను రోజుల నుంచి కంపెనీ లో పనిచేసేవారు, రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా అకస్మాత్తుగా సోనీ కుమారి కార్మికురాలు మీద మిషన్ పడి మరణించడం జరిగింది.. సోనీ కుమారి మరణించడం పట్ల భర్త రాజ్ కుమార్ వాళ్ల కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.. కంపెనీ యజమాన్యం భర్త రాజ్ కుమార్ పట్ల నిర్లక్ష్యం చేస్తూ కుటుంబానికి అండగా నిలవాల్సిన యజమాన్యం పట్టించుకోకపోవడంతో, సోనీ కుమారి కుటుంబ సభ్యులకు ఏం చేయాలో అర్థం కాక మనకు ఎవరైతే న్యాయం చేస్తారని... తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "వెంకటరమణ లక్ష్మీ నేషన్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలు మార్లు చర్చించి, సోనీకుమారి కార్మికురాలి కుటుంబ సభ్యులకు నష్టపరిహారం మొత్తం 5,00000/– (ఐదు లక్షల) రూపాయలు, అలాగే అంతిమక్రియలకి 75 వేల రూపాయలు... మొత్తం కలిపి భర్త రాజ్ కుమార్ కి (5లక్షల 75 వేల) రూపాయలు ఇప్పించడం జరిగింది చనిపోయిన కార్మికురాళ్ళ భర్త మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..ద




## అమరవీరుల వర్ధంతిసభలను జయప్రదం చేయాలి

తొర్రూరు, నవంబర్ 3 వాయిస్ టుడే : అమరవీరుల వర్ధంతి సభలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఆలకుంట్ల సాయిలు కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాటోతు బిక్షం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సాయిలు మాట్లాడుతూ.. ఈనెల 9 వరకు దేశవ్యాప్తంగా అమరవీరుల వర్ధంతి సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పీడిత, తాడిత ప్రజల కోసం అమరత్వం చెందడం మహోన్నతమైనదనీ, పీడిత ప్రజల విముక్తి కోసం, సమాజ మార్పు కోసం పోరాడి అమరులైన వారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ఉంటారని ఆయన కొనియాడారు.భూమికోసం, భుక్తి కోసం, ఈ దేశ విముక్తి కోసం జరిగిన భారత విప్లవోద్యమంలో అనేకమంది అగ్రశ్రేణి నాయకుల ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని ధారపోశారన్నారు. వారు చూపిన బాటలో, వారు అందించిన ఎర్రజెండాను సమున్నతంగా ఎత్తిపట్టి దోపిడీ, పీడనలు లేని సమసమాజాన్ని నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. నక్సల్బరి వసంత మేఘ గర్జన, మార్క్సిజం–లెనినిజం ముసుగు తగిలించుకున్న రివిజనిజం, నయా రివిజనిజం నడ్డి విరగొట్టి భారతదేశంలో సాయుధ పోరాట పంథాను మరోసారి ఎజెండా మీదకు తెచ్చిందన్నారు. దున్నేవానికే భూమి నినాదం కలిగిన వ్యవసాయక విప్లవపంథాను ముందుకు తెచ్చిందన్నారు. భారత ప్రజల భూమి, భుక్తి, విముక్తికి నూతన ప్రజాస్వామిక విప్లవమే శరణ్యమని ఎలుగెత్తి చాటిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మడిపెద్ది మహేష్, కుర్ర వెంకటేశ్వర్లు, మాలోతు సాయన్న, జెరిపోతుల రవి, ధారావత్ రాజు, దుండి ఉప్పలయ్య, బోనగిరి కాశి, బారా వెంకన్న, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడలో రాణించడం అభినందనీయం

**మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి**



తొర్రూరు, నవంబర్ 3 వాయిస్ టుడే : చెస్ క్రీడలో మండల విద్యార్థులు రాణించడం అభినందనీయమని తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. మండలంలోని గోపాల గిరి గ్రామానికి చెందిన వెన్నమల్ల దస్నీక, దిలీషా అనే విద్యార్థు లు మహబూబాబాద్ సంక్షేమ బాలికల గురుకులంకు చెందిన చెస్ అకాడమీ లో తర్ఫీదు పొందుతున్నారు. దస్నిక, దిలీషా లు పలు ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్ స్థాయిలో ప్రతిభ కనబరుస్తు పేరు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం డివిజన్ కేంద్రంలో తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి వారిని శాలువాతో సన్మానించి ఆర్థిక సహాయం అందించారు. గోపాలగిరి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులైన వీరిని భవిష్యత్తులో కూడా అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహకరిస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు. చెస్లో రాణిస్తే అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రాంతానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకువచ్చేందుకు ఈ క్రీడ దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ఒక రంగాన్ని ఎంచుకొని దానిలో రాణించేందుకు కృషి చేయాలన్నారు.



## సేవాతరుణి ఆధ్వర్యంలో నేత్రాలసేకరణ

తొర్రూరు, నవంబర్ 3 వాయిస్ టుడే : లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం నేత్రాలు సేకరించి హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్యశాలకు అందజేశారు. సోమవారం మండల కేంద్రంలోని చింతలపల్లి రోడ్డులో బైరు యాదగిరి అనే వ్యక్తి మృతిచెందగా తొర్రూర్ లైన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడడంతో కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలు దానం చేయడానికి ఒప్పుకున్నారు.దీంతో కూల్ క్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్ నేత్రాలను సేకరించగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య ఎల్.వి ప్రసాద్ కంటి హాస్పిటల్ కు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని, ఒకరి నేత్రదానం ద్వారా ఇద్దరు చూపు లేని వారికి కంటిచూపు ఇవ్వవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, పిజెడ్సి ప్రతాపని వెంకటేశ్వర్లు, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## దోమలు రాకుండా జాగ్రత్త వహించాలి..

కాజీపేట, వాయిస్ టుడే: ఇంట్లోకి దోమలు రాకుండా జాగ్రత్తలు వహించాలని 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్కుల శంకర్ తెలిపారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు ఆదేశాలతో గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ లోని మడికొండ శివారు రొట్టెబండలో మున్సిపల్ సిబ్బంది గ్యాంగ్ వర్క్ నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో మురికినీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. పిచ్చి మొక్కలు మొలిచిన వెంటనే వాటిని తొలగించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్కుల శంకర్,డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు,మున్సిపాలిటీ జవాన్ మంద అనిల్,సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్,హేమంత్,కాలనీవాసులు వల్లెపు రవి,వల్లెపు కృష్ణ,ఎత్తరి వెంకటయ్య,వల్లెపు కుమార్,రాపోలు రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం
- సీసీఐ కొనుగోలు కేంద్రాలు
- పత్తి రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



వేములవాడ,నవంబర్ 3 (వాయిస్ టుడే) రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం నాంపల్లిలోని లక్ష్మీ నరసింహ కాటన్ ఇండస్ట్రీస్, సంకేపల్లిలోని లక్ష్మీ ఇండస్ట్రీస్, కోనరావుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో శ్రీ కావేరి కాటన్ ఇండస్ట్రీస్ సీసీఐ కొనుగోలు కేంద్రాలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రారంభించారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. జిల్లాలోని పత్తి రైతులకు ఇబ్బందులు కలుగకుండా, మద్దతు ధర వచ్చేలా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో మాట్లాడడంతో స్థానికంగా సీసీఐ కొనుగోలు కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో ఐదు జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, వేములవాడ పరిధిలో రెండు, కోనరావుపేట మండలంలో ఒకటి, ఇల్లంతకుంట మండలంలో రెండు ఉన్నాయని తెలిపారు. రైతులు తమ సమీపంలోని ఆయా సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి విక్రయించి మద్దతు పొందాలని పిలుపు నిచ్చారు.పత్తి నాణ్యత ఆధారంగా క్వింటాలుకు రూ. 7689 నుంచి 8110 మద్దతు ధర ఉందని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని, వారి సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. 20 నెలల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా రూ. లక్ష కోట్లకు పైగా రైతు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు వెచ్చించిందని వెల్లడించారు. 20 వేల కోట్లకు పైగా రుణమాఫీ రైతులకు చేసిందని తెలిపారు. సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాలకు అదనంగా రూపాయల 500 అందజేస్తుందని వివరించారు. ఇప్పటికే జిల్లాలోని ఆయా మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధరకు దాన్యం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేయాలని సూచించారు.



సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిధిలోని కాలువలు ఇతర పనులు పూర్తి చేసేందుకు దాదాపు 300 కోట్లు పైగా ప్రజా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధికి సీఎం శంకుస్థాపన చేశారని, పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఈ ఏడాది 46 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారని, జిల్లాలో 5 లక్షలకు పైగా క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. కపాస్ కిసాన్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. సీసీఐ, మార్కెటింగ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో రైతులకు వసతులు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్లు రొండి రాజు, కచ్చకాయల ఎల్లయ్య, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ప్రకాష్, సీసీఐ సీపీఓ రఘురామ్ తహసీల్దార్లు విజయ్ ప్రకాశ్ రావు, వరలక్ష్మీ, ఎంపీడీఓలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీ బిడ్డను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**జూబ్లీహిల్స్ ప్రచారంలో టిపిసిసి కార్యదర్శి రజాలీ**

కాజీపేట, వాయిస్ టుడే: త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి కార్యదర్శి జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లను కోరారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు సయ్యద్ రజాలీ మైనారిటీ నాయకులతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్,బోరుబండ,ఇమామ్ గూడ ప్రాంతాల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజుద్దీన్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజాలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఒక బీసీ బిడ్డకు బీఫామ్ ఇచ్చి బరిలో నిలబెట్టింది కావున నియోజకవర్గంలోని బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీలు బడుగు బలహీన వర్గాల అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 47వ డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్,మైనార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మమ్మద్ బిలాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సహిద్ హసన్, బబ్లూ,మహిళా నాయకురాలు సంగీత,లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి కి స్వాగతం పలికిన రజాలీ..**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ప్రచారంలో పాల్గొనడానికి నియోజకవర్గంలోని రహమాన్ నగర్ డివిజన్ కు వచ్చిన మంత్రి అట్లూరి లక్ష్మణ్ ను టిపిసిసి కార్యదర్శి సయ్యద్ రజాలీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రహమత్ నగర్ డివిజన్ లోని ఓటర్లు ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు బ్రహ్మరథం పడుతున్నారని.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కు రహమత్ నగర్ లో అధిక మెజారిటీ వస్తుందని సయ్యద్ రజాలీ మంత్రి లక్ష్మణ్ కు వివరించారు.



## వరద నష్టం పై కాలనీల్లో పూర్తయిన సర్వే

**ముంపు కాలనీల్లో నష్ట వివరాలను నమోదు చేసిన సర్వే బృందాలు**

**సర్వే పూర్తయింది: ఎమ్మార్వో బావు సింగ్**

కాజీపేట, వాయిస్ టుడే: మొంథా తుఫాన్ తో బారీ వర్షాలతో నగరంలోని పలు కాలనీలు ముంపునకు గురికాగా నష్టం వివరాల నమోదుకు చేపట్టిన సర్వే మూడో రోజు సోమవారం కొనసాగింది. సోమవారం ఉదయం నుండి హనుమకొండ, మకాజీపేట పరిధిలోని వరద ముంపునకు లోనైన పలు కాలనీల్లో సర్వే బృందాలు ఇంటింటా వివరాలు నమోదు చేశారు. వరద కారణంగా పాక్షికంగా,పూర్తిగా ఇండ్లు కోల్పోయిన వారి వివరాలతో పాటు ఇళ్లలోకి వరదనీరు చేరి ఇంట్లోని వస్తువులు,వాహనాలకు కలిగిన నష్టం వివరాలను బాధిత కుటుంబాల నుండి అడిగి సర్వే బృందాలు ఆన్ లైన్ యాప్ లో వివరాలను నమోదు చేశారు. సర్వేలో భాగంగా బాధితులకు జరిగిన నష్టానికి సంబంధించిన ఫోటోలను ఆన్లైన్ లో అప్ లోడ్ చేశారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన ఆస్తి,ప్రాణ,పంట నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించేందుకు సర్వే బృందాలు కాలనీల్లో వివరాలు నమోదు చేశారు. గుండ్ల సింగారం ఇందిరమ్మ కాలనీ,బట్టుపల్లి పరిధిలోని ఇందిరమ్మ కాలనీ,కాకతీయ కాలనీ ఫేజ్-1,ఫేజ్-2 కాలనీలు,రాయపుర,కాపు వాడ, గోకుల్ నగర్,దీన్ దయాల్ నగర్, వీవర్ కాలనీ,కాజీపేట పరిధిలోని నాగేంద్రనగర్ కాలనీ,భగత్ సింగ్ నగర్ కాలనీ,అఫ్జల్ నగర్,ఇతర కాలనీల్లో వరద ముంపు కారణంగా జరిగిన నష్టం పై సర్వే బృందాలు వివరాలు నమోదు చేశారు. వరదలతో జరిగిన నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయడం ద్వారా బాధిత కుటుంబాలకు పరిహారం మంజూరు కానుంది. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం సర్వే పూర్తయిందని కాజీపేట తహసీల్దార్ బావు సింగ్ తెలిపారు. సర్వే ను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్,కాజీపేట, హనుమకొండ తహసీల్దార్లు బావు సింగ్,రవీందర్ రెడ్డి,ఆర్ఐ లు కృష్ణ,శివ పర్యవేక్షించారు.



## ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అరూరి

కాజీపేట, వాయిస్ టుడే: భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే,బిజేపి రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోనీ రాజీవ్ నగర్,కళ్యాణ్ నగర్,నటరాజ్ నగర్,ఈసేవా రోడ్డు,మోతి నగర్, శ్రీరామ్ నగర్ ప్రాంతాలలో కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి తో కలిసి అరూరి రమేష్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కి గెలిపే లక్ష్యంగా ప్రతి ఓటర్ ను కలిసి ఓటువేయాలని అరూరి రమేష్ కోరారు.



## నవీన్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధిలో కీలక మలుపు

**పదేళ్లలో జరగని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపిస్తున్నాం**

**కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం**

**బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు రెండు తెలంగాణ అభివృద్ధి నిరోధకులు**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హనుమకొండ, వాయిస్ టుడే: జూబ్లీహిల్స్ అభివృద్ధి కొత్త దశలోకి అడుగుపెట్టిందని..జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊపు వస్తుందని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ బంజార నగర్,స్వరాజ్ నగర్ లలో సోమవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండేళ్లలో చేసి చూపుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తోంది అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునే శక్తులుగా బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని నాయిని విమర్శించారు. ప్రజల మద్దతుతో జూబ్లీహిల్స్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ని గెలిపించాలని ఎమ్మెల్యే నాయిని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు,మాజీ కార్పొరేటర్ బోడ డిన్న,వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు పరమేష్ నాయకులు సందీప్,కాలేబ్,జగ్జీవన్,సమీర్,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 3 (వాయిస్ టుడే) ప్రజావాణికి వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. మొత్తం 149 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఆయా శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కారమయ్యాయి? తదితర వివరాలపై ఆరా తీశారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ కి క్రీడాకారుల ఎంపిక



హుజురాబాద్ నవంబర్ 3 (వాయిస్ టుడే): బాల బాలికల అండర్-14, అండర్-17 హాకీ సెలక్షన్స్ కార్యక్రమాన్ని హుజురాబాద్ పట్టణంలోని స్థానిక హాకీ క్రీడా మైదానంలో సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ వేణుగోపాల్, హుజురాబాద్ హాకీ క్లబ్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, ఎంఈఓ బి. శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెక్రటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా నుండి సుమారుగా 170 మంది క్రీడాకారులు ఈ సెలక్షన్స్‌లో పాల్గొన్నారని తెలిపారు. వారిలో నుండి అండర్-17, అండర్-14 బాల బాలికల జిల్లా జట్లను ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఎంపికైన క్రీడాకారులు త్వరలో వనపర్తిలో జరగనున్న రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్‌లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

గత సంవత్సరం హుజురాబాద్‌లో జరిగిన అండర్-14 టోర్నమెంట్‌లో బాలికల జట్టు గోల్డ్ మెడల్ సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈసారి ఎంపికైన క్రీడాకారులు కూడా జిల్లాకు గోల్డ్ మెడల్ తీసుకురావడానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా హాకీ ఎస్జీఎఫ్ కన్వీనర్ వేముల రవికుమార్, సత్యానంద్, శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, అనిల్, శేఖర్, మాజీ క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతి, మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, సీనియర్ క్రీడాకారులు శ్యాంసుందర్, శంకర్ సజ్జు, సాయి కృష్ణ, రాజేష్, విక్రమ్, సాంబ, వంశీ, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




## వెయిట్ లిఫ్టింగ్ పోటీలో జమ్మికుంట విద్యార్థికి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం

**హెచ్.ఎం., పాఠశాల సిబ్బంది ప్రశంసల వెల్లువ.**

జమ్మికుంట నవంబర్ 3 (వాయిస్ టుడే): ఇటీవల ఎస్.జి.ఎఫ్. క్రీడలు మహబూబాబాద్ జిల్లాలోని డోర్నకల్ లో నిర్వహించిన క్రీడా పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి కె. సాయి శ్రీనిత్ (తొమ్మిదవ తరగతి) విద్యార్థికి వెయిట్ లిఫ్టింగ్ పోటీలో రెండవ స్థానం లో బహుమతి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ (బాలురు) ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఆటల కు నిలయంగా మారాయి. పాఠశాలలో క్రీడా నైపుణ్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు కలిగిస్తాయని పేర్కొన్నారు. కృత్యాలు,ప్రయోగాలు, అన్వేషణల ద్వారా నేర్చుకోవడమే విద్య. క్రీడా విద్య ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసే దిశగా పిడి (ఫిజికల్ డైరెక్టర్) మేడం ఎం. ప్రేమలత కృషి చేశారు. స్పోర్ట్స్ కోటాలో కూడా విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు పొందవచ్చు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు సిబ్బంది వి.సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చంద్రశేఖర్, సమ్మయ్య, ప్రభాకర్, యం.శ్రీనివాస్ యేసుమని, వనజ, జ్యోతి, లక్ష్మీ, ఎం.స్వామి, కె. సంపత్,డి.వరదరాజు, రాం. రాజయ్య తదితరులు విద్యార్థి (సాయి శ్రీనిథ్) కి ప్రశంసలు (అభినందనలు) తెలిపారు.

# పెండింగ్‌లో ఉన్న సమీకృత మార్కెట్ భవనం పనులను పూర్తి చేయాలి

## బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 4 హుస్నాబాద్ ప్రతినిధి బీ సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి లో భాగంగా దాదాపు ( 2,73 లక్షలు) రెండు కోట్ల డెబ్బది మూడు లక్షలు రూపాయలతో పాత ఎమ్ ఆర్ ఓ కార్యాలయం లో సమికృత శాఖ చేపల మరియు మాంసహారం అమ్మకాల కోసం నూతన భవనం నిర్మాణం చేయుటకు అప్పటి మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు అప్పటి గౌరవ శాసన సభ్యులు ఓడితల సతీష్ కుమార్ పనుల కోసం తేది 08,01,2022 రోజున శంకుస్థాపన చేసినారు 2023 డిసెంబర్ లో బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారం లోకీ వచ్చినాది దాదాపు రెండు సంవత్సరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చి కానీ పట్టణం లోని గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు చేసిన శంకుస్థాపన చేసిన పెండింగ్ లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని తెలుపుతున్నాం సమికృత శాఖహారం మరియు మాంసహారం కోసం నూతనంగా నిర్మిస్తున్నా భవనం పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకీ తీసుకరావాలని బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వన్ని కోరుతుంది..ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ బి ఆర్ యస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ పాల్గొన్నారు.





## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



వేములవాడ, నవంబరు 3 (వాయిస్ టుడే): దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడల శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద రెండవ కార్తీక సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. కార్తీక మాస సోమవారం స్వామివారికి మరియు అనుబంధ పరివార దేవతలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, లింగార్చనలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రీతిమైనా కోడెమొక్కులు, అభిషేకాలు, అన్నపూజలు, నిత్య కళ్యాణాలు, సత్యనారాయణ వ్రతాలు, లింగార్చనలు వంటి వివిధ సేవలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారుల ఏర్పాట్లు చేశారు.

## దివ్యాంగులు , వయోవృద్ధులు ఉపకరణాలు దరఖాస్తులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 3: దివ్యాంగులకు ఉపకరణాలు సహాయ పరికరములు ఉచిత పంపిణీ చేయుటకు అర్హులైన వారి ఎంపిక కొరకు క్యాంపులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ , వేములవాడ శాసనసభ్యులు విప్ ఆది శ్రీనివాస్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అలింకో సంస్థ ఏడిఐపి ఆర్బిఐ పథకం ద్వారా దివ్యాంగులకు తెలంగాణ వికలాంగుల కోపరేటివ్ కార్పొరేషన్ సంయుక్తంగా భాగస్వామ్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు వయోవృద్ధులు ఉపకరణాలు సహాయక పరికరాలు గుర్తింపు కోసము బోయినపల్లి మండలంలో రైతు వేదిక వద్ద క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు దాదాపు 400 మంది హాజరై వారి పేర్లను నమోదు చేసుకుని అర్హత గల పరికరల కోసం దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ పి లక్ష్మిరాజాం, ఎంపీడీఓ జయశిలా మేడం, సీడీపీఓ సౌందర్య ,ఏసీడీపీఓ ఎల్ సుచరిత , అలీంకో సిబ్బంది. మండల్ సూపర్వైజర్లలు నిర్మల, శంకరమ్మ, అంగన్వాడీ టీచర్లు డీ హబ్ సిబ్బంది పాల్గొన్నారు.




## నిర్మల్ ఎమ్మార్వో కు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 3: నిర్మల్ జిల్లా: గత ఏడు నెలల కింద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చూపించాలని కేంద్రానికి పంపిన బిల్లు ను పెండింగ్లో పెట్టడం చాలా బాధాకరమని చేసి జిల్లా కన్వీనర్ కేటగిరి సాయన్న ముదిరాజ్ అన్నారు సోమవారం కేంద్రంలోని అర్బన్ తాసిల్దార్లకు బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మెమోరండం అందజేశారు రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి ప్రభాకర్ సాయన్న పాల్గొన్నారు

## తొలి విడత ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశము



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 3: మండలంలోని అనంతపల్లి గ్రామంలో జాగిరి రమేష్ ఇందిరమ్మ ఇళ్ల తొలి విడత గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి,జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్,మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి గౌడ్,జంగం అంజయ్య,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్,యువజన కాంగ్రెస్ నాయకుడు ఏనుగుల ప్రశాంత్ కుమార్, మాజీ సర్పంచులు సంబ లచ్చయ్య,వంగపల్లి సత్తి రెడ్డి,అలువాల ధర్మయ్య,ఎండీ బాబు,జాగిరి వెంకటేష్,ఏనుగుల కనకయ్య,నేరెళ్ళ మునిందర్,పురుషోత్తం రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



## 42 శాతం బీసీ రిజర్వేషన్ కల్పించాలని తహసిల్దార్ కు వినతి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి నవంబర్ 3: BC రిజర్వేషన్స్ సాధన సమితి ఆద్వర్యంలో బోయినపల్లి మండల కేంద్రం లో తహసిల్దార్ నారాయణ రెడ్డి కి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు.

శాంతియుతంగా MROలకు వినతిపత్రం ఇవ్వాలన్న అధిష్టానం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వినతిపత్రాలు ఇవ్వడం జరుగుతుందని బీసీ సాధన సమితి నాయకులు సావనపల్లి అనిల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య,ఉద్యోగాల్లో,స్థానిక సంస్థలో 42% బీసీ రిజర్వేషన్ , 9th షెడ్యూల్ చేయాలని మరియు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపెల్లి బాబు, కుర్మ సురేష్, కుర్మ సంజీవ్, సావనపల్లి శ్రీకాంత్, భూపతి, శ్రీనివాస్‌లు BC SC ST's□రాజ్యాధికార JAC వారు, తదితరులు పాల్గొన్నారు.



## బెల్తారోడా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పటిష్ట గస్తీ నిర్వహించాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 3: నిర్మల్ జిల్లా తాండూరు మండలం బేతారోడా అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం అకత్మాత్రిక తనిఖీ చేశారు జిల్లాలోని అన్ని మండలాల కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందున పక్క రాష్ట్ర పంటను అమ్మేందుకు తీసుకువచ్చే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు ఈ నేపథ్యంలో 24 గంటలు ప్రతి ష్ట గ స్తి నిర్వహించి నిరంతరం నీ గు ఉంచాలని అధికారులను ఆదేశించారు.



## అడెల్లి పోచ మ్మ డైరెక్టర్ మామిడి నారాయణ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 3 :నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం శ్రీ అడల్లి పోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గా లోకేశ్వరం మాజీ ఎంపీపీ మామిడి నారాయణరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు ఈయన ను ముధోల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ ఇంచార్జ్ పటేల్ శాల్వాతో మరణించారు తనపై నమ్మకంతో డైరెక్టర్ నియమించిన పటేల్ కు పోయి ఉంటానని అభివృద్ధి కృషి చేస్తానని మామిడి నారాయణరెడ్డి పేర్కొన్నారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కార్యకర్తలు పాల్గొన్నారు



## పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండపం నూతన కడప పూజ

వేములవాడ, నవంబర్ 3 (వాయిస్ టుడే): వేములవాడ పట్టణ మున్నూరు కాపు కళ్యాణ మండపం నూతన కడప పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్నూరు కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి ముఖ ద్వారం దాత అయిన వెంకటేశ్వర సామిల్ అండ్ టింబర్ డిపో అధినేత జుట్టు వెంకటరెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు మున్నూరు కాపు కుల సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య, కార్యవర్గం శాలువాతో ఘనంగా సన్మానించిన వేములవాడ పట్టణ మున్నూరు కాపు కుల సంఘము కృతజ్ఞతలు తెలియజేసరూ. ఈ కార్యక్రమంలో భాగంగా మున్నూరు కాపు కళ్యాణ మండపం నూతన కడప కు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది వేములవాడ పట్టణ మున్నూరు కాపు కార్యవర్గ సభ్యులు కొబ్బరికాయలు కొట్టి శుభ ఆశీస్సులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జుట్టు వెంకటరెడ్డి, వేములవాడ పట్టణమున్నూరు కాపు అధ్యక్షులు కోయినేని బాలయ్య, గౌరవ అధ్యక్షులు నా మాల పోశెట్టి, బింగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, ఉపాధ్యక్షులు మగ్రిపల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజ్, వరి లక్ష్మీనారాయణ, ఆకుల శ్రీనివాస్, నమాల శేఖర్, కూరగాయల శంకరయ్య, కోశాధికారి రామతీర్థపు వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి జయవరపు శ్రీధర్, కార్యదర్శులు చిలుక దేవరాజు, ఇప్పపూల వినోద్, బుట్టి రమేష్, రైకనపాట అంజయ్య, జాయింట్ సెక్రటరీ బోనాల శివ, మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్, చేకుర్తి నవీన్, గౌరవ ముఖ్య అతిథులు నామాల రాజేశం,చిలుక రమేష్,వారాల దేవయ్య,నామాల లక్ష్మి రాజాం, రామతీర్తపు రాజు, బింగి మహేష్,కోయినేని శ్రీనివాస్,కోలా రాం మూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

రాజన్న సిరిసిల్ల నవంబర్ 3 (వాయిస్ టుడే) ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



## లోకేశ్వరం... ప్రమాదకరంగా గుంత

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) నవంబర్ 3: నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం కనకాపూర్ ముధోల్ రహదారి అసంపూర్తిగా ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు వర్షాకాలం కారణంగా రోడ్డుపై ఏర్పడిన గుంతల వల్ల తరచు ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోయారు భారీ వర్షంతో రహదారి కొట్టకపోయి ప్రమాదకర ంగా నిత్యం ప్రాణించే వారు బైకుల పైన నుండి పడిపోతున్నారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే అధికారులు స్పందించి రోడ్డు పనులు మరమ్మత్తులు చేయించాలని గ్రామస్తులు కోరుచున్నారు

## ఐకెపి కేంద్రాలు ప్రారంభం



వేములపల్లి నవంబర్ 3( వాయిస్ టుడే ): మండలంలోని ఆమనగల్లు లక్ష్మీదేవి గూడెం గ్రామాలలో సోమవారం నూతనంగా ఐకెపి కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపిఎం జానకి మాట్లాడుతూ రైతులు అధిక మద్దతు ధర పొందేందుకు ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిసిసి సైదులు,వెలుగు సిసి పిచ్చమ్మ, ఐకెపి కేంద్రం నిర్వాహకులు కుంచం నాగమణి, సరిత జ్యోతి రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## పెండింగ్‌లో ఉన్న సమీకృత మార్కెట్ భవనం పనులను పూర్తి చేయాలి

### బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 4 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణం లో బి ఆర్ యస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి లో భాగంగా దాదాపు ( 2,73 లక్షలు) రెండు కోట్ల డెబ్బది మూడు లక్షలు రూపాయలతో పాత ఎమ్ ఆర్ ఓ కార్యాలయం లో సమికృత శాఖ చేపల మరియు మాంసహారం అమ్మకాల కోసం నూతన భవనం నిర్మాణం చేయుటకు అప్పటి మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు అప్పటి గౌరవ శాసన సభ్యులు ఓడితల సతీష్ కుమార్ పనుల కోసం తేది 08,01,2022 రోజున శంకుస్థాపన చేసినారు 2023 డిసెంబర్ లో బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం మారిన తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారం లోకీ వచ్చినాది దాదాపు రెండు సంవత్సరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో వచ్చి కానీ పట్టణం లోని గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు చేసిన శంకుస్థాపన చేసిన పెండింగ్ లో ఉన్న పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అని తెలుపుతున్నాం సమికృత శాఖహారం మరియు మాంసహారం కోసం నూతనంగా నిర్మిస్తున్నా భవనం పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకీ తీసుకరావాలని బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వన్ని కోరుతుంది..ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి పట్టణ బి ఆర్ యస్ పార్టీ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ పాల్గొన్నారు



## గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు అందించిన మొగిలి నాయక్ దంపతులు

వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 4 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండలంలోని మోత్కపల్లి గ్రామంలో పెద్ద తండా గ్రామపంచాయతీ సిబ్బందికి మనిషికి రెండు జతల బట్టలను ఇవ్వడం జరిగింది గ్రామానికి చెందిన సుజాత మరియు దంప తులు ఈరోజు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిబ్బందికి బట్టలు అందజేయడం జరిగింది పంచాయతీ కార్మికులను గుర్తించి బట్టలు అందజేసినందుకు సుజాత మొగిలి నాయక్ దంపతులకు గ్రామపంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుగులోతు రాంబాబు నాయక్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జములాల్ పంచాయతీ కార్యదర్శి రజిని మాజీ ఉప సర్పంచ్ తిరుపతి నాయక్ భాస్కర్ నాయక్ యూత్ అధ్యక్షులు నరసింహ నాయక్ లింగ నాయక్ గ్రామపంచాయతీ సిబ్బంది రాజయ్య కొమురయ్య నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బస్సు ప్రమాదం దురదృష్టకరం

చేవెళ్ల...నవంబర్ 3(వాయిస్ టుడే) చేవెళ్ల మండలం మిర్జాగూడ గ్రామ గేట్ సమీపంలో జరిగిన కంకర టిప్పర్, ఆర్టీసీ బస్సు ప్రమాదం లో కొంత మంది చనిపోగా మరికొంత మందికి గాయాల పాలయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, తాండూరు శాసనసభ్యుడు మనోహర్ రెడ్డి, చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య చేవెళ్ళ ప్రభుత్వ ఆస్పత్రిలో మృతదేహాలను సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు తమ సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే , ప్రభుత్వం తరఫున అవసరమైన సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించిన తెలంగాణ ప్రభుత్వం. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్?గ్రేషియా.. క్షతగాత్రులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయం.. బస్సు ప్రమాదంపై మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు, డీజీపీ, సీపీల టెలీకాన్ఫరెన్స్. అనంతరం ఆస్పత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు.



## ధాన్యం కొనుగోల్లు సకాలంలో జరగకనే

# వరద నీటి పాలైన రైతుల కష్టం

**ప్రభుత్వం వెంటనే స్పందించి ఎకరాకు 50 వేల నష్ట పరిహారం అందించాలి.**

**వరదల్లో మృతి చెందిన కుటుంబాలకు 25 లక్షల సహాయం**

**ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి**



వాయిస్ టుడే ప్రతినిధి నవంబర్ 4 హుస్నాబాద్ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో రైతుల ధాన్యం తోపాటు ఇసుక మెటల్ పెట్టి నీట మునిగి దెబ్బతిన్న పంటల నష్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించి,వ్యవసాయ శాఖ రెవెన్యూ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలపై గ్రామాల్లో సమగ్రంగా సర్వే నిర్వహించాలని సిద్దిపేట జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు.

సోమవారం నాడు హుస్నాబాద్ పట్టణంలో కాల్వల ఎల్లయ్య, మారుపాక సంపాతి,మారుపాక శ్రీనివాస్, మండలంలోని మహ్మదపుర్ గ్రామంలోని బాధిత రైతులైన పిట్టల లక్ష్మి, బుచ్చయ్య,పిట్టల అయిలమ్మ కనకరాజు, పిట్టల దేవేంద్ర, వెంకటయ్య,ఎడపెల్లి సుగుణ, పొన్నం వెన్నెల సదానందం,పిట్టల శ్రావణి, తిరుపతి,కాసర్ల లక్ష్మి, రాజయ్య,పిట్టల శ్రీనివాస్,పిట్టల బాలయ్యతో పాటు సిపిఐ నాయకులతో కలిసి గడిపె మల్లేశ్ పరిశీలించి బాధిత రైతులను ఓదార్చారు. వర్షాలకు దెబ్బతిన్న పంటలను,బిటి రోడ్డు,మట్టి రహదారులు పూర్తిగా ధ్వంసం అయిపోయాయని అంతే కాకుండా కిరాణా వర్తక వాణిజ్య వ్యాపారులను విలువైన వస్తువులు వరద నీటిలో మునిగి దెబ్బతిన్నాయని ఇందుకు పాలకులు నేషనల్ హైవే, ఆర్.అండ్.బి, నీటి పారుదల శాఖ అధికారులే ప్రధాన కారణమని ధ్వజమెత్తారు.

నేషనల్ హైవే రోడ్ నిర్మాణం పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా డ్రైనేజీ నిర్మాణం పనులు లేవల్ నిబంధనలు పాటించకుండా నిర్మాణం పనులు చేయడం వల్ల వర్షాలు పడ్డ ప్రతి సారి పట్టణంలోని వందలాది ఇండ్లల్లోకి వరద నీరు చేరి ప్రజలు అనేక సార్లు తీవ్రంగా నష్ట పోతున్నారని రాష్ట్ర,జిల్లా,ఉన్నతాధికారులు పర్యవేక్షణ లోపం జరగడం వల్ల అనేక సార్లు నష్ట పోతున్నారని పాలకులు అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకు,హామీలకు పరిమితం కాకుండా నష్ట పోయిన ప్రతి రైతుకు ధాన్యం అర బెట్టుకోవడానికి వర్షా బావం నుంచి ధాన్యం తడవకుండా కాపాడు కోవడానికి రైతులకు ఉచితంగా తాటి పత్రిలను ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు. వరదల వల్ల నష్ట పోయిన రైతులు,ప్రజలు అదైర్య పడకుండా వరద బాధితులకు న్యాయం జరేగే వరకు ప్రజల పక్షణ భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పోరడు తుందని రైతులు ప్రజలు గుండె నిబ్బరంతో ఉండాలని గడిపె మల్లేశ్ మనోధైర్యం కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలన వల్లనే ఇంత నష్టం జరిగిందని రైతులకు సమయానికి, యూరియా సరఫరా చేసి మార్కెట్ కు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోళ్లు సెంటర్లు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోల్లు పూర్తి చేసి వుంటే నేడు రైతులకు ఇంత నష్టం జరిగి ఉండేది కాదని దీనికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించి ఆకాల వర్షాలు వరదల కారణంగా మృతి చెందిన భాధిత కుటుంబాలు, రైతులు,ప్రజలు,వర్తక, వాణిజ్య వ్యాపారులకు తీవ్ర నష్టం వాటిల్లి నష్ట పోయినందున నష్ట పరిహారం తక్షణమే ఇవ్వాలని గడిపె మల్లేశ్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోదిల కుమారస్వామి, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య,మహ్మదపుర్ గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల మొగిలయ్య, మాజీ ఎంపిటిసి పిట్టల సుధాకర్,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి,పిట్టల ప్రసాద్, దుద్దేడ రాజయ్య, జిల్లేల్ల సుధాకర్ రెడ్డి, పిట్టల బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చేవెళ్ల రోడ్డు ప్రమాదానికి గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

### చనిపోయిన వారి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి : సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

చేవెళ్ల... నవంబర్ 3(వాయిస్ టుడే)చేవెళ్ల మండల పరిధిలోని మిర్జాగూడ గేటు వద్ద జరిగిన ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి విచారం వ్యక్తం చేస్తూ బాధితులను పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... ఈ ప్రమాదానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని, ఈ ప్రాంత మాజీ మంత్రులు, ఎంపీలు నిర్లక్ష్యం కారణంగా అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ వరకు రోడ్డు విస్తరణ పనులు జరగలేదని, అన్నారు. 2018లో గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేస్తే అంతకన్నా ముందు ఈ ప్రాంతం నుంచి మంత్రిగా బాధ్యతలు వహించిన సబితా ఇంద్రారెడ్డి, తీవ్ర నిర్లక్ష్యం వల్ల రోడ్డు విస్తరణ పనులు జరగలేదని అన్నారు. హైదరాబాద్ చుట్టూ ఉన్నటువంటి జాతీయ రహదారులన్నీ విస్తరణ జరిగాయని హైదరాబాద్ కు ఆనుకొని ఉన్న బీజాపూర్ జాతీయ రహదారి మాత్రమే విస్తరణ జరగలేదని అన్నారు. ప్రస్తుతం బిజెపి ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి బీజాపూర్ జాతీయ రహదారి పనులకు 2017 లోనే అనుమతి తీసుకువచ్చానని చెప్పారు.ఎందుకు రోడ్డు విస్తరణ పనులు ఆగిపోయాయని ప్రశ్నించారు. ఇప్పుడు కేంద్రంలో ఉన్నది బీజేపీ ప్రభుత్వమే అని ఎన్జీటిలో కేస్ వికెట్ చేయించి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం చేసే బాధ్యత ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పైన ఉందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించాలని అన్నారు.ప్రమాదంలో చనిపోయిన మృతుల కుటుంబాలకు 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని ఆర్టీసీ టిప్పర్ యాజమాన్యంతో నష్టపరిహారం వచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని అన్నారు. ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన పిల్లల సంరక్షణ బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించిన వారిలో సిపిఎం రాష్ట్ర నాయకులు డీజి .నరసింహారావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ ,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్ కుమార్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ పిడిఎస్యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కానాపురం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో అదనపు తహసిల్దార్‌కు వినతిపత్రం




సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా నవంబర్-03 వాయిస్ టుడే: బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం అదనపు తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ కు నలబై రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి, ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా కో కన్వీనర్ ఆరేపల్లిజై కార్ బాబు, మాతంగి రేవంత్, పొన్నం చంద్రయ్య గౌడ్, న్యాతరి శ్రీనివాస్, క్యాదాసి రమేష్ సంకెనపల్లి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీలకు నలభై రెండు శాతం విద్య ఉద్యోగాలు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాబోయే శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. నలభై రెండు శాతం రిజర్వేషన్లలో ఉప వర్గీకరణ చేసి, అత్యంత వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ ప్రకారం బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ప్రతి సంవత్సరం, ఇరవై వేల కోట్లు ఖర్చు చేస్తామని ప్రకటించిన, తొమ్మిది వేల రెండు వందల కోట్లలో కేవలం, రెండు వేల అరవై ఎనిమిది కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. విద్యా ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం నలభై వేల కోట్లు తక్షణమే ఖర్చు చేసి, కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చాలని కోరారు. అన్ని నామినేటెడ్, కమిషన్ బోర్డులలో, సలహా మండలలో తొంభై శాతం బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని మాతంగి రేవంత్, ఆరేపల్లి జైకర్ బాబు, న్యా తరి శ్రీనివాస్, పొన్నం చంద్రయ్య గౌడ్, సంకెనపల్లి లక్ష్మయ్య,క్యాదాసి రమేష్ డిమాండ్ చేశారు..



## షాబాద్ మాచన్‌పల్లి గ్రామ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం




చేవెళ్ల...నవంబర్ 3(వాయిస్ టుడే)షాబాద్ మండలం మాచన్ పల్లి గ్రామంలో అమెజాన్ సమస్త ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్, గ్రంథాలయ భవనం, గ్రామ వెల్నెస్ పార్క్ %ఽ% ఓపెన్ జిమ్ మరియు ప్రైమరీ పాఠశాల పునిర్మానం,కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తో కలిసి ప్రారంభించిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అమెజాన్ వైస్ చైర్మన్ కెర్రీ పర్సన్, అమెజాన్ డైరెక్టర్ అనురాగ్ కిల్లానీ, గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, ఏం ఆర్వో,ఏం పీడియో,ఏం ఈ ఓ, నాయకులు జనార్దన్ రెడ్డి, రామ్ రెడ్డి, కాజ మియా, ఆగిరెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కిషోర్, సూర్య, శ్రీనివాస్ రెడ్డి, సుభాష్ రెడ్డి, రఫీక్, మహేష్, రమేష్, కావలి శేఖర్, మాణిక్ రెడ్డి, అమెజాన్ టీం, గ్రామస్తులు పాల్గొన్నారు.